RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 79 పేజీలు: 08 బుధవారం3 సెప్టెంబర్2025





## ప్రాణహిత కట్టి తీరుతాం

ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిహయాంలో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.11వేల కోట్లకు పైగా ఖర్చుతో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహట్టి బ్యారేజీని పూర్తి చేసి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, తాండూరు, వికారాబాద్, కొడంగల్‌కు గోదావరి నీటిని అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే.. సుమారు 3.6 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ పీడిత నల్లగొండ జిల్లాలో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రతిపాదించిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు

## టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా విశాఖ

ప్రజా గొంతుక డెస్క్ విశాఖకు పెద్ద ఎత్తున డేటా సెంటర్లు వస్తున్నాయని, ఇది నగర అభివృద్ధికి ఒక కొత్త మార్గాన్ని చూపుతుందని అన్నారు. టెక్నాలజీ రంగంలో విశాఖను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలు యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు.లాజిస్టిక్స్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ప్రతి పోర్టుకు మెరుగైన కనెక్టివిటీని ఏర్పాటు చేసేందుకు ఒక మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయని, సరుకుల రవాణా మరింత వేగవంతం అవుతుందని చెప్పారు. ఈ ప్రయత్నాల వల్ల రాష్ట్రంలో వాణిజ్యం, పరిశ్రమల అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఐదు రోజులూ వర్షాలే

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధవారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది.



## హైదరాబాద్‌లో యాపిల్ విస్తరణ

ప్రజా గొంతుక డెస్క్ ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ హైదరాబాద్‌లో కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది.ఇందుకోసం నానక్‌రామ్ గూడ, ఐటీ కారిడార్‌లోని వేవ్‌రాక్ టవర్ 2.1 లో 64,125 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని (ఆఫీస్ స్పేస్)ను ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకుందని రియల్టీ రంగానికి చెందిన డేటా, అనలిటిక్స్ కంపెనీ ప్రాప్‌స్టాక్ వెల్లడించింది. టీఎసఐ బిజినెస్ పార్క్స్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ నుంచి లీజుకు తీసుకున్న ఈ స్థలం కోసం యాపిల్ ఇండియా నెలకు రూ.80.15 లక్షల అద్దె చెల్లించనున్నట్లు ప్రాప్‌స్టాక్ తెలిపింది. యాపిల్ హైదరాబాద్ ఆఫీసను సీఈఓ టిమ్ కుక్ 2016 మే నెలలో ప్రారంభించారు.



## కృష్ణమ్మకు జగన్ జలహారతి..!



ప్రజా గొంతుక డెస్క్ పులివెందులకు తరలివచ్చిన కృష్ణా జలాలకు హారతి పట్టారు. ఈ కార్యక్రమానికి వైయస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.

## పంజాబ్ ను ఆదుకోండి..



ప్రజా గొంతుక డెస్క్ దేశంలో ఎప్పుడూ సంక్షోభంలో ఉన్నా ఆ సంక్షోభం నుంచి బయటపడేవరకు పంజాబ్ అండగా ఉందని, ఇప్పుడు పంజాబ్ సంక్షోభంలో ఉన్నదని, యావత్ భారతదేశం పంజాబ్‌కు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తనతో ఫోన్‌లో మాట్లాడారని, రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు.రాష్ట్రంలో వరదల బీభత్సం ఇంకా ఆగలేదని భగవంత్ మాన్ తెలిపారు. ఇంకా పలు ప్రాంతాలను వరదలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అన్నారు. పంజాబ్‌ను 1888లో భారీ వరదలు ముంచెత్తాయని, ప్రస్తుతం వరద పరిస్థితి అంతకంటే దారుణంగా ఉన్నదని చెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# గ్రామంలో నీటి సమస్యను తీర్చిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 02:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ఐదు రోజుల నుండి 2,7,8,9 వార్డుల ప్రజల కు నీటి సమస్య ఉందందున వార్డు ప్రజల కోరిక మేరకు జట్ పంపు



కొత్త బోరు మోటర్ ను, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 15,000 రూపాయల వేలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య, మాజీ వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ,వంజరి కొండల్, మరియు సీనియర్ నాయకుడు,బాసంపల్లి రామాగౌడ్,దడువై అశోక్,దొడ్ల అశోక్,కమలయ్య గారి యాదగిరి, గౌడిగూడెపు నర్సింలు, కొత్తపేట రాములు,గోమారం అంజయ్య,క్యాసని,వెంకటేష్,కమలయ్య గారి నర్సింలు,శేషని లచ్చయ్య, వజ్జ వెంకటేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ స్మారక్ భవనంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించిన రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయ్యూం కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ



దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ గౌస్ ఖాన్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి యాదయ్య, ముత్యాల గణేష్, నిమ్మల ప్రభాకర్ గౌడ్,బుచ్చి రాములు,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సంతాప సభ

వెంకటాపురం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం, సెప్టెంబర్( 2 )మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు వెంకటాపురంలో ఘనంగా నివాళి



కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్ఆర్ సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమం ప్రారంభంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల నిశ్శబ్ద ప్రణామం అర్పించారు. అనంతరం పలువురు ప్రసంగిస్తూ వైఎస్ఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనియాడారు. ముఖ్యంగా రైతుల కోసం తీసుకువచ్చిన పథకాలు, ఆరోగ్యశ్రీ వంటి సంచలనాత్మక కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జలిగంపల కళాధర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాధనపల్లి శ్రీనుసీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాదు, బాలసాని వేణు, గాంధర్ల నాగేశ్వరరావు,ఇప్పని సమ్మయ్య, రంగా నాయుడు కారం వీర్రాజు. డారా రవి గుండమ్మల కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూరియా కోసం పెద్ద సంఖ్యల్లో బారులు తీరిన రైతన్నలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 02: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో రైతులు ఎరువుల కోసం అర్ధరాత్రి నుంచి భారీ క్యూలైన్లు కట్టారు. సోమవారం యూరియా రైతులకు అందకపోవడంతో రాస్తారోకో చేయడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద ఉదయం నుంచి భారీ క్యూ లైన్ లో పసి పిల్లలతో మహిళలు, ముసలి వాళ్లు, పెద్దవాళు వందలాదిగా నిల్చున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తక్షణమే స్పందించి యూరియా కొరతను తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వైయస్సార్ అడుగుజాడలలో నడుద్దాం.. ఆవుల యాదయ్య

మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన.. ఆవుల యాదయ్య ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02 (చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ... జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, పేదలకు భరోసా ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల పెన్నిధి ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం ఫీజు రియంబర్స్మెంట్ రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు రూపకల్ప నా చేసిన ఘనత పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా నేత మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అంటూ వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ



నడవాలని.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య అన్నారు ఆంధ్రప్రదేశ్ దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి అనంతరం మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజశేఖరరెడ్డి లాంటి మహాతమైన వ్యక్తి మరొకరు పుట్టారని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని ప్రతి కార్యకర్త కూడా నడవాలని పిలుపునిచ్చారు చరిత్ర మరువని నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... మండల నాయకులతోపాటు.. మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు ముదిరాజ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# కేసీఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం

దౌల్తాబాద్ లో బీఆర్ఎస్ ధర్నా రాస్తా రోకో నిలిచినవాహనాలు.ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్02// కేసీఆర్,హరీష్ రావు లపై కుట్ర పూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వంవ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళ వారం హత్నూరీర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.దీంతో దౌల్తాబాద్ సంగారెడ్డి ప్రధాన రహదారి పై ఎక్కడికక్కడే వాహనాలు స్తంభించిపోయాయి. కాగా కొద్దిసేపు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం జిన్నారం సిఐ నయీముద్దీన్ హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించి అక్కడినుండి పంపించేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కుట్ర పూరితంగా నే ఘోష్ కమిటీ కాళేశ్వరాన్ని సీబీఐ కి అప్పజెప్పిందన్నారు.కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కై తప్పుడు కేసులు బనాయించడం సిగ్గు చేటు అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యల కారణంగా పార్టీ నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి ఆమెను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, మాజీఎంపీపి వావిలాల నర్సింలు,జిల్లా నాయకులు గౌండ్ల వీరేశం గౌడ్,అమ్రాది జగదీష్,అంబటి అర్జున్,వీరేందర్,రమేష్ నాయక్, ఆగమయ్య,శివ శంకర్ రావు,శ్రీకాంత్,కృష్ణ యాదవ్,తుమ్మలపల్లి కిశోర్,శేఖర్ గౌడ్,అజ్మత్ అలి, సాజిద్,శంకర్, నసీరుద్దీన్, సోహెల్ ఖురేషి. తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వతంగా ప్రజల హృదయాలలోవైయస్సార్

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఘన నివాళి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02: (చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో, అనంతరం, అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై ఎస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేశాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల



రాజేందర్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గరి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్ , గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవింద్ రెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్ అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.



# టి.టి.డి గోసంరక్షణ కమిటీ సభ్యుడు కోటి శ్రీధర్ కి సన్మానం లక్ష్మీ నివాస్

టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ ( నేటి సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) గో సంరక్షణ సెల్ ఎక్సుర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్ ని (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఘనంగా సన్మానించారు.గోవు సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ, గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్ , ఈ అరుదైన బాధ్యతకు ఎంపిక కావడం గర్వకారణమని లక్ష్మీ నివాస్ ప్రశంసించారు. నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సంస్థ ప్రతినిధులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. గోమాత సేవలో అలుపెరగని కృషి చేసే ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.



# వినాయక మండపాన్ని సందర్శించిన ఎస్ఐ గిరీష్ కుమార్

కూకట్పల్లి సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక ) కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో కర్క మహేష్, రమేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మూసాపేట్ సెక్టార్ గిరీష్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు, అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య, కర్క మహేష్, భరత్,కర్క లోహిత్ రాజ్,కర్క జితేందర్, శివ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మహానేత వైఎస్ జ్ఞాపకాలకు ఘననివాళులు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:దివంగత ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా భీమదేవర పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనమైన నివాళుల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు ఆయన వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం సభలో మాట్లాడుతూ డా. వైఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ అపారమైన సేవలు అందించారు ముఖ్యంగా రైతులు పేదలు కార్మికులు విద్యార్థులు వృద్ధులు మహిళలు ఇలా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు ఈ రోజు కూడా కోట్లాది ప్రజలకు తోడ్పడుతున్నాయి విద్యుత్ సమస్యల పరిష్కారం ఉచిత వైద్య సేవల కోసం ఆరోగ్యశ్రీ పథకం, పేదలకు ఇళ్ల పంపిణీ ఉచిత విద్యా సౌకర్యాలు వంటి ఎన్నో చారిత్రక నిర్ణయాలు ఆయన ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమను ప్రతిబింబిస్తాయి అని తెలిపారు అలాగే వైఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన అపార భగీరథుడని ఆయన చూపిన దారిని నేటి నాయకులు అనుసరించాలని సద్దాం హుస్సేన్ ఆకాంక్షించారు వైఎస్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొని వైఎస్ జ్ఞాపకాలను స్మరించారు. స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా నివాళులు అర్పించారు...



### దివంగత ముఖ్యమంత్రి డా!! వైయస్ రాజశేఖర్ రెడ్డి

# 16 వ. వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ప్రముఖులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 సెప్టెంబర్ 2025.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రిడా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించినగ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు.జనహృదయనేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా, పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. కంచ ప్రభాకర్ మాట్లాడుతూ ఆయన పాలన రామరాజ్యం తలపించే విధంగా పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి గారు అని, సంక్షేమమే ప్రధాన ఎజెండా గా, కార్యకర్తలే సైనికులుగా, కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా, పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ గారని , సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి అని, అలుపెరుగని పథకాల నిర్మాత అని, ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని, ముచ్చటైన పంచెకట్టుతో, నిలువెత్తు తెలుగుదనంతో, ఎన్నటికీ మరుపురాని నాయకుడు మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో కొలువైనరని, చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని, పరిపాలనలో ఆయనది ఒక నవశక మని,ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకమని, ఉమ్మడి రాష్ట్రంలో మేటి నాయకుడు, ప్రజాబంధావుడు మరుపురాని మహానేత డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి గారని వివరించారు.ఈ కార్యక్రమంలో అమృతండా అధ్యక్షుడు నరసింహ, సీనియర్ నాయకుడు మండల రవి, ఉప్పరి కొమరయ్య,మాజీ వార్డ్ మెంబర్ కన్నం వెంకన్న , డాక్టర్ కత్తి స్వామి, అబ్బదాసి సుధాకర్, యూత్ నాయకులు సునీల్, సాయి, వినోద్, బుడిగె వెంకన్న, కోరా అశోక్, కంచ కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, దన్ సింగ్, బుడిగే నాగులు, బోజెర్వు నాయకుడు నూకల సాంబరాజు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఓదెల నుంచి ఢిల్లీ వరకు ప్రజల గొంతుకగా

# మారిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ..

– సీనియర్ నాయకులు అల్లం సతీష్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పై కొంతమంది చేస్తున్న అసత్య ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టమవుతోంది. ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించేందుకు, అభివృద్ధి దిశగా కృషి చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటూ, పార్లమెంట్ లో తన మొదటి ప్రసంగంలోనే ఓదెల మండలాన్ని ప్రస్తావించడం ద్వారా ప్రాంతీయ సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించిన తొలి నేతగా నిలిచారు.



కాజీపేట%–%బల్లార్షా రైలును ప్రారంభించడంలో ఆయన కృషి అమూల్యం. అలాగే కరీంనగర్%–%తిరుపతి రైలు నిలిపే అవకాశం కోసం నిరంతరం రైల్వే శాఖను ఒత్తిడి చేస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యంగా రైతు సోదరుల కోసం యూరియా కొరత సమస్య తలెత్తిన ప్రతిసారీ ఢిల్లీలో ధర్నాలు నిర్వహించి, కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి, అవసరమైన ఎరువులు సమకూర్చే పనిలో అగ్రగామిగా ఉన్నారు. ఇది నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యతను చాటుతుంది. గత పదేళ్లుగా పనిచేసిన మాజీ ఎంపీలు ప్రాంతానికి ఏం చేశారు? మండలానికి ఎన్నిసార్లు వచ్చారు? అనే ప్రశ్నలు ఈరోజు ప్రజల ముందున్నాయి. కానీ గడ్డం వంశీకృష్ణ మాత్రం ప్రతి సమస్యపై స్పందిస్తూ, అభివృద్ధి కోసం ఎప్పుడూ కృషి చేస్తున్నారు.ప్రజల ఆశలు నెరవేర్చడమే తన ధ్యేయమని నమ్మే వంశీకృష్ణ , పార్లమెంట్ లో ఎప్పుడూ ప్రజల గొంతుకగా మారుతున్నారు. ఓదెల, సుల్తానాబాద్ సహా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రాంత అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. ప్రాంతీయ సమస్యలపై నిరంతరం నడత చూపుతూ, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజల అభివృద్ధి, నా కర్తవ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని ఎంపి వర్గీయులు అల్లం సతీష్, హరిపురం ఎంపిటిసి మాటూరి రవి పేర్కొన్నారు.



# నర్సింగాపూర్ స్కూల్

## పిల్లలకు ప్లేట్స్గ్లాస్సెస్ పంపిణి

భీమారం సెప్టెంబర్ 03: ప్రజా గొంతుక రిపోర్టర్ చంద్రశేఖర్ నాంపల్లి: మంగళవారం రోజునా నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీపీఎస్ స్కూల్ పిల్లలకు పూర్వ విద్యార్థి అయినా చెవుల నరేష్ గారు తను చదువుకున్న స్కూల్ కి ఏదో సహాయం చేయాలనే ఆలోచన చిన్నప్పటి నుంచి తన మనసులో ఉండేది..మేడమ్స్ గారు మమ్మల్ని అడగగానే పిల్లలకు గ్లాస్సెస్ %c% ప్లేట్స్ కావాలి అని అడగగానే ఆలోచించకుండా తనవంతుగా తన సొంత ఖర్చుతో తోసిన సహాయం చేయడం జరిగింది.స్కూల్ పిల్లలు మరియు మేడమ్స్ గారు అందరూ కలిసి నరేష్ గారికి శాలువాతో శాన్మానం చేసారు.

# ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలి



ఎంపీడీవో జలంధర్ రెడ్డి వలిగొండ 2 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని నాగారం కమ్మగూడెం గ్రామాలను ఎంపీడీవో జలంధర్ రెడ్డి మంగళవారం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు లబ్ధిదారులతో మాట్లాడుతూ తొందరగా ఇండ్లు పూర్తి చేయాలని అన్నారు. బేస్ మెంట్ కట్టిన వారి ఇండ్లు తొలగిస్తామని వెంటనే బేస్మెంట్ కట్టుకొని ఇండ్లు నిర్మించుకోవాలనిఅన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

ప్రజా గొంతుక //హత్నూర సెప్టెంబర్02//కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై బి ఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం. ఎ. హకీమ్ అన్నారు. మంగళవారం హత్నూర మండలం తురకల ఖానాపూర్, తహరఖాన్ పేట్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారు విక్రమ్ యాదవ్. అజయ్ యాదవ్, బిక్షపతి, కృష్ణంరాజు, రఘు. ఆంజనేయులు, హిమాయత్ పటేల్. నాగేష్. కృష్ణ, శ్రీకాంత్ సురేందర్, కృష్ణ,నర్సింలు, తో పాటు 20 మంది బీ ఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ, మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్, కోటంల వెంకటేష్, నర్సింహారెడ్డి. యాద గౌడ్. సతీష్, నాగారం నర్సింలు, శ్రీకాంత్, మణిదీప్, తదితరులు ఉన్నారు



# ప్రజానాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి ప్రజా ప్రియ నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళుల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు టేకుమట్ల విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నేతలు మాట్లాడుతూ వైఎస్ పేదల కోసం జీవించిన మహానేత అని ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ కోట్లాది కుటుంబాలకు ఆధారంగా నిలుస్తున్నాయని గుర్తుచేసుకున్నారు ప్రత్యేకించి ఆరోగ్యశ్రీ ఉచిత విద్యా సదుపాయాలు ఇళ్ల పంపిణీ విద్యుత్ సమస్య పరిష్కారం వంటి పథకాలు ఆయన ప్రజల పట్ల చూపిన అపారమైన మమకారానికి నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మునిగాల యాకుబ్,గొట్టం రావయ్య,నాయకులు రావుల అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భైరపాక దివాకర్ బరిగల దయాకర్,గొట్టం శ్రీను, నంగునూరి రాజు, కొలిపాక అనిల్, కొట్టె అనిల్, గ్రామ అధ్యక్షులు కుక్కల వెంకటస్వామి, మర్రిపెల్లి సదానందం, ఎండి.జంజీర్ పాషా, భాశీగాల రాజు, భైరపాక సుమన్, కొయ్యడ రాజేందర్, సంజీవ్ పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు....



# కెసిఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం

మండిపడ్డ బిఆర్ఎస్ శ్రేణులు.వలిగొండ 2.ప్రజా గొంతుక ప్రతినిధి కెసిఆర్ హరీష్ రావులపై కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ.మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు పైళ్ల. రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు దీంతో వలిగొండ మెయిన్ రోడ్డు పై ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి కాగా కొద్దిసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనంతరం వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించి అక్కడి నుండి పంపించేశారు కుట్ర పూరితంగా.కాళేశ్వరాన్ని సిబిఐకి అప్పజెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్ వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్. సురకంటి వెంకట్ రెడ్డి కొమ్మిరెడ్డి సంజీవరెడ్డి పడమటి మమత. నిరంజన్ రెడ్డి. దేగల పాండు కీసర్ల సత్తిరెడ్డి. పలుసం రాజు. మహమ్మద్ అఫ్రోజ్. బొడ్డుపల్లి కృష్ణ కల్లెం మారయ్య రమేష్ ఈతాప మల్లేశం. తదితరులు పాల్గొన్నారు..

### చెన్నారావుపేట మండలంలోని పలు కుటుంబాలను

# పరామర్శించిన నర్సంపేట మాజీ

### శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 సెప్టెంబర్ 2025.1) చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన ముత్యాల రాజశేఖర్ (పంచాయతీ కార్యదర్శి) గారి తల్లి ముత్యాల మంకమ్మా గారు మరణించగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు.2 ) బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాంపల్లి చిన్న నర్సయ్య గారు 5 రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.3) 5వ వార్డ్ మాజీ మెంబర్ ఎండి అక్బర్



పక్షవాతం తో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పెండింగ్ ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి అని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు నూతన విద్య విధానం-2020 రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. అని తెలంగాణకు విద్యాశాఖ మంత్రి నియమించాలని రాష్ట్రా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కారించాలి. అని భారత విద్యార్థి ఫెడరేషన్-( ఎస్ఎఫ్ఐ )తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు భాగంగా జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ.ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 7 సంఎవరాల నుండి 8,641 కోట్ల రూఎల పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల,తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, నూతన విద్య విధానాన్ని తెలంగాణ రాష్టంలో అమలు చేయకుండా అసెంబ్లీ లో తీర్మానం చేయాలనీ తదితర డిమాండ్స్ తో రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజులపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఇప్పటివరకు కనీసం విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కనీసం ఒక్క చర్చ కూడా చేయడం లేదని అన్నారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని వారికి ఉద్యోగాలు, ఇతర కోర్సుల్లో ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూళ్లు చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యటం చేయాలనీ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.గతంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే కొత్తగా రూల్స్ పెట్టి విద్యార్థుల జీవితాలతో చాలగటం ఆడుతుంది. విద్యార్థులకు అన్యాయం చేసేవిధంగా అడుగులు వేస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 9నెలలుగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు, గురుకులాలలో యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. యూనివర్శిటీల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో ఫీజులను వసూళ్లు చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వచ్చి విద్యార్థులు వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.వచ్చే అకాడమీక్ లో నూతన విద్య విధానాన్ని తీస్కొనిరాబోతుంది దీని వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరం అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. దీని వల్ల ప్రైవేట్, కార్పొరేట్ శక్తుల చేతుల్లోకీ విద్య వ్యవస్థ ఉంటుంది కాబ్బటి అడ్డగోలుగా ఫీజుల వసూళ్లకు పాల్పడతారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో నూతన విద్య విధానన్ని అమలు చేయకుండా తీర్మానం చేయాలి లేనియెడల జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు పిలుపు ఇస్తాము అని భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ), డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ-కార్యదర్శి నిఖిల్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ రత్నవేణి,జిల్లా కమిటి సభ్యులు భారత్, రాంచరణ్, రామకృష్ణ, హర్షవర్ధన్, ప్రదీప్, ప్రతీక్, తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం పైన, కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాస్తారోకో,

## ధర్నా కార్యక్రమాలు - బాల్నే వెంకన్న.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 సెప్టెంబర్ 2025.కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ శ్రీ కేటీఆర్ పిలుపుమేరకు...., నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం..,ఈ రోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో ,నిరసన రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ,ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారని,కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదని,కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లేనని,బడేభాయ్, చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు చేస్తున్నారని,తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని,కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నదని, ప్రజలంతా గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్లు,మండల అధికార ప్రతినిది, మండల ఉపాధ్యక్షులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, కమిటీ నాయకులు,మండల నాయకులు, నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలతో కలిసి చౌరస్తాలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమ ప్రధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు కాలినడకన బయలుదేరి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ఆర్ అని కొనియాడారు.పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ జయరాం, ఎక్స్ కౌన్సిలర్ రంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి,బి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, పెంటయ్య ముదిరాజ్, చౌద శ్రీనివాస్, బాలప్ప, టిల్లు, పవన్ గుప్తా, షాకీర్, మధుసూదన్, కే శంకర్, గుబ్బల రమణ, మల్లం శీను, తోకల శ్రీను, రంగనాథ్, ఎల్లయ్య, అరుణ్ కుమార్, బిల్లా, పిల్లి ఆంజనేయులు, మురళి, దినేష్, తౌఫిక్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, డాన్ శీను, అలివేలు, పూలమ్మ, శ్యామల, అరుణ, కిషోర్, కృష్ణ గౌడ్, మక్బుల్ బాయ్, వాణి, రఘు యాదవ్, జాంగిర్, గౌరిశెట్టి శివ, మురళి గౌడ్, రజాక్, రమేష్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దండుగుల స్వామి జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక ) గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండుగుల స్వామి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే అభిమానులు, అనుచరులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛాలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.తన జన్మదినాన్ని పురస్కరించుకొని దండుగుల స్వామి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లను మర్యాదపూర్వకంగా కలిశారు. నేతలు స్వామికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ..... తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని వడ్డెర సంఘం అభివృద్ధికి, ప్రగతి నగర్ లో మౌలిక వసతుల మెరుగుదలకు స్థానిక సమస్యల పరిష్కారానికి తన కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలించినకామారెడ్డి జిల్లా కలెక్టర్



ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి 02 సెప్టెంబర్ 2025.ఎలాంటి అంచనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి గణేష్ నిమజ్జనం నిర్వహించనున్న టేక్రియాల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణమును అనుకొని ఉన్న టేక్రియల్ చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా దాదాపు 700 లకు పైగా గణేషులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నదని ఆ రద్దిని దృష్టిలో పెట్టుకొని గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఆపస్థితి కలగకుండా టేక్రియాల్ చెరువు వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. చెరువులోకి ఎవరు పడితే వారు వెళ్లకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గణేష్ లను నీళ్లలో వేయడానికి పెద్ద క్రేను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, వాటర్ ప్రూఫ్ షామియానా ఏర్పాటుచేసి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఫిషరీస్ ఫైర్ తదితర శాఖలచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని గణేష్ లకు తగలకుండా విద్యుత్ వైర్లను పైకి పెంచాలని, విద్యుత్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. చెరుకు వచ్చే రహదారికి మరమ్మత్తు చేసి సిద్ధం చేయాలని, ఈనెల 4, 5, 6 తేదీలలో అధిక సంఖ్యలో వినాయకులు వస్తాయి కాబట్టి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి వరుస క్రమంలో నాయకులను నీళ్లలో వేసేలా పర్యవేక్షించాలని సూచించారు. కామారెడ్డి ఆర్డీవో, తాసిల్దార్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టేక్రియాల్ లో వినాయకులు వచ్చే రహదారిని పరిశీలించారు.

# పవర్ స్టార్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ వృద్ధుల ఆశ్రమానికి బియ్యం వితరణ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు గౌరవనీయులు డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వాల్మీకి పవన్ దిల్ కుమార్ సుమంత్ బన్ను షేక్ బాజీ (సిరిపురం), టినేష్ నాని ఈశ్వర్ ఇషూ వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు పండ్లు స్వీట్లు మరియు బియ్యం వితరణగా అందజేశారుఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి బియ్యం పండ్లు కేక్ స్వీట్లు అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.



# కామారెడ్డి పట్టణం తో పాటు రాజంపేట మండల కేంద్రంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరదలకు గురైన కామారెడ్డి పట్టణంలోని బాధితులకు మంగళవారం నిత్యవసర సరుకులను అందించారు. అదేవిధంగా రాజంపేట మండలంతో పాటు వరద ప్రభావానికి గురైన రాజంపేట బాధితులకు నిత్యవసర సరుకులు అందించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షం కురిసిన అధిక వర్షాల వలన సంభవించిన వరద ప్రభావానికి గురైన కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా ఇప్పటికే తాత్కాలిక నష్టపరిహారం అందించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దుప్పట్లు, చెద్దర్లు, చీరలు, బియ్యం,,పప్పులు తదితర నిత్యవసర వరుసరకులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి తదితర

# రహదారి గోతులు పూడ్చిన రూరల్ పోలీసులు




సేవాస్ఫూర్తితో ముందడుగు వేసిన శంషాబాద్ సిబ్బందిప్రజా గొంతుక / శంషాబాద్:వర్షాల కారణంగా పాడైన బెంగళూరు జాతీయ రహదారి మరమ్మత్తులకు శంషాబాద్ రూరల్ పోలీసులు స్వయంగా రంగంలోకి దిగారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వలన రహదారి గోతులుగా మారి, వాహన రాకపోకలకు అంతరాయం కలిగించడమే కాకుండా ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఈ సమస్యను గమనించిన రూరల్ సీఐ కే. నరేందర్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు ముందడుగు వేశారు.సాధారణంగా ఆర్ అండ్ బీ శాఖ చేపట్టాల్సిన పనిని తమ భుజాలపై వేసుకుని, సిమెంట్ కాంక్రీట్‌తో గోతులను పూడ్చి వాహనదారులకు ఊరట కలిగించారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని తక్షణమే స్పందించిన రూరల్ పోలీసుల చర్యను వాహనదారులు, స్థానికులు హర్షించారు."ప్రజల సౌకర్యం కోసం శ్రమించడం పోలీసుల సేవాస్ఫూర్తికి నిదర్శనం" అని పలువురు అభిప్రాయపడ్డారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా జర్నలిస్టు అప్సర్ భాయ్ జన్మదిన వేడుకలు



కేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొనడం విశేషం షాద్‌నగర్, సెప్టెంబర్ 2 (ప్రజా గొంతుక ప్రతినిధి): షాద్‌నగర్ నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టు, ఏ6 టీవీ అధినేత అప్సర్ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ జర్నలిస్టు కేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సహచర జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్సర్ భాయ్‌ను శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ%ౌ%"అప్సర్ భాయ్ గత 27 సంవత్సరాలుగా జర్నలిజంలో అహర్నిశలు సేవలందిస్తున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ సమాజంలో సత్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. %ూ%6 టీవీ అనే వేదికను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసారు. పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించగలిగారు. జర్నలిస్టుగా ఆయన భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను" అని కేపీ అభినందించారు.జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ%ౌ%"అప్సర్ భాయ్ లాంటి అనుభవజ్ఞులు జర్నలిజానికి అద్దం పట్టే వ్యక్తులు. 27 ఏళ్ల నిరంతర కృషి ఆయన కట్టుబాటు, నిబద్ధతకు నిదర్శనం. షాద్‌నగర్‌లో జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో అప్సర్ భాయ్ పాత్ర విశేషం. జర్నలిజం ఒక వృత్తి మాత్రమే కాదు, బాధ్యత అని ఆయన నిరూపించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను" అని రాఘవేందర్ గౌడ్ అన్నారు.జన్మదినం జరుపుకున్న జర్నలిస్టు అప్సర్ భాయ్ మాట్లాడుతూ%ౌ%"నా పయనం జర్నలిజంలో ఇప్పటివరకు 27 ఏళ్లు పూర్తయింది. ఈ కాలంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, నిజాయితీతో పనిచేయడం నా లక్ష్యం. %ూ%6 టీవీ స్థాపించడం వెనుక ఉద్దేశం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడం. నన్ను గౌరవించిన సహచర జర్నలిస్టులకు, స్నేహితులకు హృదయపూర్వక ధన్యవాదాలు. నిండైన ఆశీర్వాదాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని అప్సర్ భాయ్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, మిత్రులు పాల్గొని పుట్టినరోజు వేడుకను ఘనవంతం చేశారు.



## జననేతకు ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మహా నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి ని వారి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీసీ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మువ్వా వెంకయ్య బాబు, మధిర పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హొదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## శిథిలమైన హ్యాండ్‌బోర్ పునరుద్ధరణ- స్థానికుల హర్షం

ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 2/ రామవరం: కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ఈద్గా వద్ద గత కొన్ని రోజులుగా శిథిలావస్థలో ఉన్న హ్యాండ్‌బోర్ మరమ్మతులు చేయడంతో ముస్లిం సోదరులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన నీటి వనరుగా ఉంది.ఈ హ్యాండ్‌బోర్ పాడవడంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించేవారు, పండుగ నమాజులకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా, అటవీ ప్రాంతంలో అవసరాలు తీర్చుకోవడానికి వచ్చేవారికి మరియు పశువులకు కూడా తాగునీటి సమస్య ఏర్పడింది.ఈ సమస్యను గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేందర్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. సత్వర చర్యలు చేపట్టి హ్యాండ్‌బోర్‌ను మరమ్మతులు చేయించారు. ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే పరిష్కరించినందుకు సెక్రటరీ నరేందర్‌కు, పంచాయతీ సిబ్బందికి స్థానికులు మరియు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధిని గ్రామస్తులు కొనియాడారు.



## నవతరం ఆధ్వర్యంలో కొర్లపాటి నరేంద్ర కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొర్లపాటి వెంకటేశ్వరరావు నాగమణి కుమారుడైన కొర్లపాటి నరేంద్ర, ఎమ్మెస్ చదవడానికి లండన్ వెళుతున్న సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ రావు ట్రెజరర్ సగుర్తి ముత్యాల రావు ఎం ఎస్ ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఊటుకూరు రత్నాకర్ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సక్కుర్తి శ్యాం ప్రసాద్ పల్లె కంటి సుధీర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాజీ సురేష్ కుంపటి శ్రీనివాసరావు కొర్లపాటి గోపి మేకల ప్రసాద్ చింతిరాల శ్రీనివాసరావు ఆరు కట్ల బాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని.. కలిసిన కలకోటి రామన్న

తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02':(చిక్కిరి శ్రీకాంత్ ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ కి తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న బందల యాదగిరి, పంతజాల భవాని,అల్వాలాల వెంకన్న, మల్లేష్, నర్సింగ్ రావు,ఎసుపాదం తదితరులు పాల్గొన్నారు



## బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సీబీఐ కేసులా..? ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

"సీఎం డౌన్ డౌన్" నినాదాలతో మారుమోగిన బాలాపూర్ చౌరస్తా ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02 (చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... బీడు భూముల్లో నీళ్లు పారించి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సిబిఐ కేసుల సిగ్గు సిగ్గు అని రేవంత్ సర్కార్ ను దుయ్యబట్టారు కాలేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణను పచ్చని గడ్డగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందుంచి బహిర్గతం చేస్తాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హోయ్చుతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## జననేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 సెప్టెంబర్ 2025.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయ నేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత అని కొనియాడారు.ఆయన పాలన రామరాజ్యం తలపించెనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి గారని సంక్షేమమే ప్రధాన ఎజెండాగా, కార్యకర్తలే సైనికులుగా, కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా, పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని సంక్షేమ పథకాల రారాజు అలుపెరుగని నేత పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని, పరిపాలనలో ఆయనది ఒక నవశకం ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకమని ఉమ్మడి రాష్ట్రంలో మేటి నేత ప్రజాబంధావుడు మరుపురాని మహానేత డా!! వైఎస్ రాజశేఖరరెడ్డి గారని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న ,సొసైటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్ ,మైబు సింగ్ రాథోడ్ ,మాజీ సర్పంచ్ స్వామి నాయక్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్ ,దారవత్ రాములు , జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్ , కుండే కుమారస్వామి, కంది నారాయణ రెడ్డి, తోట రాము, బాబు, సూరయ్య, సూఖ్య, మురళి ,యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం.కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమనిపార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైందనిఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారని ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ గారని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# దుర్గా నగర్ చౌరస్తాలోసీఎం రేవంత్ రెడ్డిదిష్టిబొమ్మ దగ్ధం



కాళేశ్వరం పై సీబీఐ విచారణ ప్రజల దృష్టి మళ్లించేందుకే : బీఆర్ఎస్ రాజేంద్రనగర్, సెప్టెంబర్ 3 (ప్రజా గొంతుక):రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నేతలు దహనం చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది.ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమికూడి సీఎం దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం దగ్ధం చేసి "ముఖ్యమంత్రి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.సీబీఐ విచారణ కుట్రపూరితమే : నేతలుఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ%ొ%కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ అనేది ఒక పార్టీపై దాడి కాదని, మొత్తంగా తెలంగాణను ఎడారిగా మార్చే కుట్రలో భాగమని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తూ, కేసీఆర్‌పై సీబీఐ కేసు అంటూ ప్రజల దృష్టి మళ్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.మాజీ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తే, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నేతలకు సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.పెద్ద ఎత్తున పాల్గొన్న నేతలుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రాము యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘువేందర్ యాదవ్, మంచర్ల చిరంజీవి, ఎడ్లకాడి సూర్యం, రాజేష్ యాదవ్, ఈర్లపల్లి ప్రవీణ్, ఆప్కో రాజు, జగదీష్, సరికొండ దుర్గేష్, ఈశ్వర్, జె.సునీల్, జగన్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మి, సరితా మహేష్, నరేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, భూదేవి, అరుణ రెడ్డి, పద్మమ్మ, పుష్పమ్మ, సుగుణమ్మ, వెంకటరమణ, భాస్కర్, వినోద్ గౌడ్, బిఆర్ఎస్వి మధు చారి, శేఖర్ కాంతు (శ్రీకాంత్), వెంకటేష్, ఎం.పి. రాఘవేందర్, మహేష్, ప్రశాంత్, కుమార్, అశోక్, రాజు, శ్రీకాంత్, పోతరాజు రమేష్, అశోక్ కుమార్, నరసింహా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఆందోళన అనంతరం నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ%ొ% రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బగ్గుమన్న మహేశ్వరం... రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించే ప్రయత్నం ఆంగోతురాజు సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమే (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అంగోత్ రాజు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మరియు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం.. కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మహేశ్వరంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు%ొ%.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది... సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా.ప్రాజెక్టునుమూసేయడమే....నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు.....తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి....లేదంటేముమ్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని....బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని... ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే గురించి పట్టించుకునే వారే కరువయ్యారన్నారు... కాడమోని ప్రభాకర్ పిపిఎస్ డైరెక్టర్ మహేశ్వరం మండలం

# పలు గ్రామాల్లో నూతన అధ్యక్షులు ఎన్నికముఖ్యఅతిధిగా

మండల అధ్యక్షుడు సిద్దన రమేష్..వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 సెప్టెంబర్ 2025.ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, చెన్నారావుపేట మండలంలోని ,పలు గ్రామాల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు.చెన్నారావుపేట మండలం గొల్లబామ తండా , సూర్య పేట తండా ,గొల్ల పెల్లి గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. గోల్లభామ తండా, సూర్యాపేట తండా, గొల్ల పెల్లి గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ.., చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్ల భామ తండా అధ్యక్షుడి గా బానోత్ బాలు నాయక్,సూర్యాపేట తండా అధ్యక్షుడి గా దారవత్ భద్రు, గొల్లపెల్లి గ్రామ అధ్యక్షుడీగా ఈరగని అశోక్ లను నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధ్యక్షులు మాట్లాడుతూ , గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అధ్యక్షులు గా అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ , భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న సొసైటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్ ,మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్ ,స్వామి నాయక్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మాజీ ఎంపీటీసీ భద్రు నాయక్ ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, మాజీ అధ్యక్షులు బాలు నాయక్, సతీష్ దారవత్ రాములు, రాంచందర్ ,అమ్మి రఘు నాయక్ ,జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్ కుండే కుమారస్వామి, కంది నారాయణ రెడ్డి, తోట రాము, బాబు , బట్ట మేకల అశోక్, సూరయ్య, సూఖ్య, మురళి ,యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు.














# ఈనెల 8న కందుకూరుకి మందకృష్ణ మాదిగ రాక

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.. బక్కని రవి మాదిగ వికలాంగులకు 6000 వితంతులకు 4000 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రవి మాదిగ గత ఆరు సంవత్సరాల నుండి భర్తలను కోల్పోయిన.. వితంతులకు ఇప్పటికీ ఆసరా పించన్లు రావడం లేదు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలో.. రఘుపతి కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగమాట్లాడుతూ. కందుకూరు మండలానికి. 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగులు 6000. వృద్దులు 4000. వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నివసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్దులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాంగులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ వర్కల కుమార్ మాదిగ పెండ్యాల మల్లేష్ మాదిగ యాదయ్య మాదిగ విజయ్ మాదిగ సురేష్ మాదిగ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు




# నాగర్‌కర్నూల్ పిఆర్టియు తెలంగాణ కొత్త కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్‌కర్నూల్ :- పిఆర్టియు తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా కొత్త కార్యవర్గ ఎన్నికలు మంగళవారం జరిగాయి. జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలను పరిశీలకులుగా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కన్వీనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పిఆర్టియు చేస్తున్న కృషిని గుర్తుచేస్తూ, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల పదోన్నతులు సాధించడంలో వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 108 మంది ఎస్జిటి ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా, 8 మంది స్కూల్ అసిస్టెంట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శివరామకృష్ణ గౌడ్ అన్నారు.డిప్యూటేషన్లు ముగిసిన ఉపాధ్యాయులను తిరిగి మాతృపాఠశాలలకు పంపాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని తప్పనిసరిగా నియమించాలని తీర్మానించారు. జీవో 317 సమస్యపై తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సాయి రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయుల నియామకం జరగాలని, స్కావెంజర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా అధికారులను కోరారు.ఈ సమావేశంలో పిఆర్టియు నాయకులు జైపాల్ రెడ్డి, అశోక్, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

వలిగొండ 2 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామాన్ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు ఇంకా బీస్మెంటు కట్టని వారిని పిలిచి తొందరగా పనులు మొదలుపెట్టాలని చెప్పారు కార్యక్రమంలో లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరం గడ్డపై.. కవితమ్మకు మద్దతుగా అభిమానులు



ఏ గుర్తుతో పార్టీ పెట్టిన... మహేశ్వరంలో కవితమ్మకు అండగా ఉంటాం.. పల్నాటి నరేష్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.... జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమితి వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ మాట్లాడుతూ... మా నాయకురాలు అయినటువంటి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తప్పకుండా కవితమ్మ ఎలాంటి నిర్ణయం తీసుకున్న .. మహేశ్వరం గడ్డపై పెద్ద ఎత్తున అభిమానులు తల్లి రావడం జరుగుతుంది పల్నాటి నరేష్ నేత తెలంగాణ జాగృతి నాయకులు



ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ వేము మోహన్ బాబు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, మాజీ ఎమ్మెల్యే,సండ్ర: సత్తుపల్లి సెప్టెంబర్ 2, ప్రజా గొంతుక న్యూస్ :ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ వేము మోహన్ బాబు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య. మాజీ ఎంపీటీసీ వేము కృష్ణను వారి కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండల కేంద్రంలోఆంజనేయ స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంబోనకల్ ఓల్డ్ ఏజ్ హెూమ్ కరుణామయి నిలయంలో అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మధిర నియోజకవర్గం నాయకులు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్ని మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నటువంటి జనసైనికులు అందరూ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతున్నారు అదేవిధంగా శ్రీ పవన్ కళ్యాణ్ కి ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని ఈ దేశానికి పవన్ కళ్యాణ్ చాలా అవసరమని దేశంలో ఉన్నటువంటి యువత జనసేన వైపు చూస్తుందని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ తన విశాలమైన జీవితాన్ని వదులుకొని ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజల పక్షాల పోరాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఇచ్చిన సీట్లన్నీ 100% స్ట్రైక్ రేట్ తో దేశ చరిత్రలో ఏ పార్టీ ఏ రాజకీయ నాయకుడు చేసిన విధంగా పార్టీని గెలిపించుకున్న యోధుడు భారతదేశ చరిత్రలో కౌలు రైతులు నష్టపోతున్నారని ఏ రాజకీయ పార్టీ గాని ఏ రాజకీయ నాయకుడు గానీ రైతులను ఆదుకున్న దాఖలు లేకపోయినప్పటికీ రైతుల్ని ఆదుకున్న మహానుభావుడు పవన్ కళ్యాణ్ అదే విధంగా పక్క రాష్ట్రంలో ఉన్నటువంటి కర్ణాటక ,తమిళనాడు, ఒడిశా తెలంగాణలోని జనసేన పార్టీ కావాలని ఈరోజు యువత ఎదురు చూస్తా ఉంది రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఒక జాతీయ పార్టీ అవుతుంది అని రాబోయే రోజుల్లో దేశంలో వివిధ పార్టీలకు దీటుగా జనసేన పార్టీ అవతరిస్తుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వింగ్ నాయకులు గంధం ఆనంద్ బోనకల్ మండల నాయకులు ఆది తిరుపతిరావు ముదిగొండ మండల నాయకులు జొన్నలగడ్డ భద్ర చింతకాని మండల నాయకులు బందెల జగదీష్ బోనకల్ మండల నాయకులు సంఘపు నరేంద్ర బోనకల్ మండల నాయకులు ఎస్.కె అఫ్జల్ జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రిపోర్టర్, వేము.మోహన్ మరణానికి చింతిస్తూ, శరవాణి ద్వారా, సంతాపం వ్యక్తం చేసిన, డాక్టర్ :ఎమ్మెల్యే దంపతులు: సత్తుపల్లి సెప్టెంబర్ 2ప్రజా గొంతుక న్యూస్: వేము మోహన్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు.కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన.మన ప్రగతి న్యూస్ సత్తుపల్లి రిపోర్టర్ ,మట్టా కుటుంబానికి ఆత్మీయులు.వేము మోహన్ బాబు ఆకస్మిక మరణవార్త తెలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మోహన్ మరణానికి చింతిస్తూ ఎమ్మెల్యే దంపతులు సంతాపం వ్యక్తం చేశారు.హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి ,మట్టా దయానంద్. కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## మహానేత,ప్రజా నాయకుడు,డాక్టర్: వైఎస్,రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి, నివాళులర్పించిన,సిద్ధారం యూత్ కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ : ఖమ్మం జిల్లా, సత్తుపల్లి, మండలం,సిద్దారం, గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో, ఘనంగా వైఎస్ఆర్, వర్ధంతి, సభ, నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, నాయకులు మాట్లాడుతూ, జనహృదయ సంక్షేమ ప్రదాత, పేదలకు భరోసా, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేదల పెన్నిధి,ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం, ఫీజు రివంబర్ మెంట్, రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలు రూపకల్ప నా చేసిన ఘనత పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా నేత, మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అంటూ వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, తెలియజేశారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు, నేటికీ సంక్షేమ పథకాలు కోట్లాది కుటుంబంలో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజశేఖరరెడ్డి లాంటి మహాతమైన వ్యక్తి మరొకరు పుట్టారని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని, ప్రతి కార్యకర్త కూడా నడవాలని, పిలుపునిచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి,మరువలేని, నాయకుడు. అన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, మట్టా, చెన్నారావు,గోళ్లమూడి,మధు తాళ్ల, రాజేంద్ర నల్లంటి, రాంబాబు, గోలమూడి కృష్ణయ్య, గద్దల హర్ష, గొల్లమూడి శీను, నక్క ఆదినారాయణ, పిన్నమనేని,కనకారావు, మేకల,చెన్నయ్య, గంధం రాగాలు కొండా, వినయ్ కుమార్, గద్దల భాను, తడకమళ్ళ, మోహన్ రావు, గంధం నరసింహారావు, పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ మంగ,మరియు మహిళలు పిల్లలు పెద్దలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూర్ మండల కేంద్రంలో.. వైయస్సార్ వర్ధంతి వేడుకలు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా...ఘన నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ ఎంపీపీ మహేష్ గౌడ్ మాజీ పిఎసిసి చైర్మన్ సరికొండ మల్లేష్ మాజీ వైస్ ఎంపీపీ షామతా ప్రభాకర్ రెడ్డి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా.... ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో రాణా ప్రతాపరెడ్డి మాజీ ఎంపిటిసి సరికొండ పాండు మాజీ సర్పంచ్ ఆనెగోని పాండు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గుండ్ల సుధాకర్ రెడ్డి మండల్ కోఆర్డినేటర్ అఫ్జల్ బేగు డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్ మైనార్టీ మాజీ చైర్మన్ అజిజు సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి శేఖర్ గౌడ్ పాండురంగారెడ్డి మోటి రమేష్ గాదె కుమార్ వరికుప్పల బాబు శ్రీకాంత్ రెడ్డి జగదీష్ పాముల కృష్ణ చిందం శ్రీకాంత్ శ్రీనివాస్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి నవీన్ కుమార్ ఫయాజ్ ఎడ్ల కృష్ణ వెంకటరమణ అనిల్ మంగళ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు మాట్లాడుతూ...సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి వైఎస్సార్ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.ఆయన హయంలో ప్రారంభమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా, 104, 108 మరియు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పావుల వడ్డీ రుణాలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజా నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాల సాధనే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు.



## శంషాబాద్ మండలంలో వినాయక నిమజ్జనాలకు తేదీ ఖరారు

సెప్టెంబర్ 6న శనివారం ఉదయం నుంచి నిమజ్జన కార్యక్రమం ప్రారంభంచంద్రగ్రహణం కారణంగా ముందస్తుగానే నిమజ్జనం చేపట్టాలని నిర్ణయంప్రజా గొంతుక/శంషాబాద్ శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారులు తేదీని ఖరారు చేశారు.మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో, రాఘవేందర్ పండిత్ సమక్షంలో వివిధ పార్టీల పెద్దలతో జరిగిన సమావేశంలో ఈనెల 6వ తేదీ శనివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు గ్రామపంచాయతీల పరిధిలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించారు.సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం చంద్రగ్రహణం ఉన్నందున, ఆరవ తేదీ శనివారమే నిమజ్జనం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.నిమజ్జన ఏర్పాట్లు పూర్తి,కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని 6వ తేదీ ఉదయం నుంచి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.నిమజ్జనాల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు, ట్రాన్స్కో, జలమండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారని తెలిపారు.చెరువులు, కుంటలు, జలాశయాల వద్ద క్రేన్లు, గజఈతగాళ్లు మరియు అవసరమైన అన్ని సదుపాయాలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలంతా సహకరించి నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో పాల్గొన్న వారు..ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు డాక్టర్ ప్రేమ్ రాజ్, దూడల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, జి.ఎస్. ప్రభాకర్ తదితరులతో పాటు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మల్యాల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద దివంగత నేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వారికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి దార%శీ% ఆదిరెడ్డి వెలుమ లక్ష్మారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, వీరబత్తిని ప్రసాద్, నాగులపేట సంజీవ్ , మిట్టీ శీను, నులుగొండా సురేష్ , మల్లయ్య, తాళ్ల హరినాథ్, నక్క అనిల్, తెడ్డు సురేష్, వీరబత్తిని పృథ్వీరాజ్, గడి అనిల్, మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సాయి, శంకర్ గౌడ్, రామగిరి మురళి, శంషుద్దీన్, సైదల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సరిపడా ,యూరియా, అందించేందుకు సర్కార్ చర్యలు : మంత్రి తుమ్మల నాగేశ్వరావు :సత్తుపల్లి సెప్టెంబర్ 2, ప్రజా గొంతుక న్యూస్ :రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు.నిన్న ఒక్కరోజే 9000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా ఈ రోజు రానున్న మరో 5000 మెట్రిక్ టన్నులు.ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుంది. మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు.రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు.ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుంది.ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ. ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం.5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# గుంపులలో సీఎం దిష్టిబొమ్మ దహనం ప్రయత్నం

## పోలీసుల అడ్డుకట్ట, బిఆర్ఎస్ కార్యకర్తల రాస్తారోకో...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం ప్రయత్నం ఉద్రిక్తతలకు దారితీసింది. మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి పిలుపుతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. సీఎం పై వ్యతిరేక నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా, పోత్కపల్లి పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని అడ్డుకున్నారు. దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆగ్రహానికి గురైన కార్యకర్తలు అరగంటపాటు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కలేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలు చేస్తూ, కమిషన్ల పేరుతో మోసపూరిత ఆరోపణలు మోపడం దుర్మార్గమని విమర్శించారు. ప్రాజెక్టును సీబీఐ విచారణకు అప్పగించడం వెనుక రాజకీయ ప్రతీకారమే కారణమని ఆరోపించారు. కలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి ప్రాణాధారం అని, అది మునిగిపోవడమే కాకుండా అబద్ధపు కేసులతో బ్లేమ్ వేయడం రాష్ట్ర రైతులకు అవమానకరమని పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా ఎరువుల కొరత సమస్యపై కూడా మండిపడ్డారు. వెంటనే సరిపడిన ఎరువులు అందించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు కష్టాలపై పాలకులు నిశ్శబ్దంగా ఉండడం అన్యాయం అని, రైతాంగం సమస్యలు పరిష్కరించకుంటే బిఆర్ఎస్ పార్టీ మరింత తీవ్రంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిరంజీవి, రాజుగౌడ్, శ్రీనివాస్, ఎల్లస్వామి, కొమురయ్య, మాజీ ఎంపీటీసీలు జీల తిరుపతి, గట్టు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, రాజు, శ్రీనివాస్, కుమార్, మధుసూదరెడ్డి, పర్శరాములు, రంజిత్, గడ్డం అజయ్, వినయ్, కుమారస్వామి, జీల రాజు, రాజ్ కుమార్, కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# సిబీఐ కి వామన్ రావు దంపతుల హత్య కేసు?

ప్రజా గొంతుక న్యూస్ పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్02 రామగిరి మండలం కల్వచర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17న అతి దారుణంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది, ఈ కేసులో పలువురిని అరెస్టు చేయగా.. అయితే ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగు తుంది,ఈ కేసు దర్యాప్తు సిబీఐ కి అప్పగించాలని కోరుతూ వామన్ రావు, తండ్రి గట్టు కిషన్ రావు, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో దర్యాప్తు బాధ్యతల ను సిబిఐ కి అప్పగిస్తూ.. ఆగస్టు 12న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది, లాయర్లు వామన్ రావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబీఐ కేసు నమోదు చేసి సెక్షన్ 120 బి, 341, 302, 34,కింద సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది, ఎఫ్ఐఆర్ లో నిందితులు వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ లను చేర్చింది.



# బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా ఖండించిన నిశాంత్ రెడ్డి బీమా సంతోష్

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టును సరైన అనుమతులు లేకుండా లోపాలతో నిర్మించి అప్పుల రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ లో లోపాలు ఉన్నాయి అని అసెంబ్లీలో చర్చించి వాటికి కారణమైన వారిని శిక్షించాలి అని కాళేశ్వరం నివేదికను సీబీఐ కి అప్పగించగా ఈ బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం నివేదికను సీబీఐ కి అప్పగించకూడదు అని రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటు మీ పార్టీ యం ఎల్ సి కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో బారి కుంభకోణం జరిగింది దానికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు అని చెప్పడం వలన పార్టీ పరువు పోతుంది అని ఆ విషయాన్ని డైవర్ట్ చేయడానికి ఈ రోజు బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తున్నారని తెలిపారు,తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేడు పేద ప్రజలకి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మాణం చేపడుతుంది,గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మా ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు వాటి వల్ల ప్రజలలో మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక నేడు రోడ్ల పైకి వచ్చి కాళేశ్వరం అని ధర్నాలు చేయడం సరి కాదు అని వారిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ సరసాని తిరుపతి రెడ్డి శనిగారపు మల్లేశం ఇర్నల రాజేశ్వర్ రావు పురంశెట్టి వెంకటేశం రాజయ్యా మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ కొమురయ్య మార్కెట్ డైరెక్టర్లు ఒరుగంటి తిరుపతి కొక్కల జలంధర్ చాడ సత్తయ్య కట్ట లక్ష్మణ్ రావు సింగిల్ విండో డైరెక్టర్ జలంధర్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతంరాజ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ నాయకులు రాజారావు గురిజాల బుచ్చిరెడ్డి తాడురి సత్యనారాణ ఆకుల సుమన్ గౌడ్ గడ్డం తిరుపతి రెడ్డి కసారపు ప్రవీణ్ గౌడ్ కోండ్రా గంగారెడ్డి లగపతి రెడ్డి పస్తం నారాయణ సుద్దాల శేఖర్ బుర్ర భూమయ్యా తుల్ల అజయ్ జెల్ల అనిల్ యాదవ్ సత్యనారాయణ రెడ్డి మల్లారెడ్డి రంగు శ్రీను తాడగొండ విజయ్ చెవులమద్ది గంగాధర్ నక్క విజయ గంగమల్లు దేవరకొండ శ్యామ్ సుందర్ గడప రవి సంగెం తిరుపతి ప్రశాంత్ భీమా మహేష్ దాసరి వెంకటేష్ నల్ల విక్రమ్ రెడ్డి ఎనగంధుల రాకేష్ కంది వెంకటేష్ రామడుగు తిరుపతి రాజు %య% తిరుపతి తిరుపతి అంజి బైరం రవి కొమురయ్య జలిగామ నరేష్ మరంపెల్లి అర్జున్ నక్క గంగరాజం సాగర్ కందుకూరి శ్రీనివాస్ రవి గంగన్న చాడ వెంకటరమణ మరియు తదితరులు పాల్గొన్నారు.






# వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి.. ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:02:: దూల్మిట్ట న్యూస్::మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా, ఆ మహానేతకు దూల్మిట్ట మండల కేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటిసి గిరి కొండల్ రెడ్డి విచ్చేసి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, వై.ఎస్.ఆర్ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నది అయిదు సంవత్సరాల మూడు నెలలే కావొచ్చు, కానీ మంచి చెయ్యాలనే మనసుంటే ప్రజలకు ఎంతటి మేలయిన చెయ్యవచ్చు అనేది ఆ కొంత కాలంలోనే నిరూపించిన ఏకైక నాయకుడు డాక్టర్ వై.ఎస్.ఆర్ అని అన్నారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న పదవి కాలంలో వారు చేసినటువంటి మహోన్నత కార్యక్రమాలు, ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టారని, 108.104 సర్వీసులను ప్రారంభించారని, వారు తెచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో లక్షలాది మంది పేద విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందని, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారన్నారు. అటువంటి మహానుభావులు భౌతికంగా దూరమైనా ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని, ఈ సందర్భంగా ఆయన చేసిన మంచి పనులను మరొకసారిగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, మండల్ వైస్ ప్రెసిడెంట్ గుంటిపల్లి మల్లేశం, ధూళిమిట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్యాల అనిల్ గౌడ్, గంగాధర్,బుచ్చిరెడ్డి, కనక రాములు, నరహరి, చెన్నోజు రాజు, నాచగొని మహేష్, బాలరాజు,భూపతి, మరియు పార్టీ శ్రేణులు పాల్గొని వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నీట మునిగిన పంటకి తక్షణమే నష్ట పరిహారం అందిస్తాం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాలు దెబ్బతిన్న రైతులను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు జి. వివేక్ వెంకటస్వామి పరామర్శించారు.వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను శ్రద్ధగా విని వారి బాధను పంచుకున్నారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నష్టపోయిన ప్రతి ఎకరా పంటను పరిశీలించారు.పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు.ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని పునరుద్ఘాటించారు.అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు.







# ఓదెల మండలంలో డీజే ఆపరేటర్లకు ఎస్ఐ రమేష్ కౌన్సెలింగ్...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వాడకంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. మంగళవారం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 18మంది డీజే ఆపరేటర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, తహసీల్దార్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారందరినీ బైండోవర్ చేసి, చట్టాన్ని అతిక్రమించే యత్నం చేసినా సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం ఒక పవిత్రమైన మతపరమైన ఉత్సవం. ఈ సందర్భంలో డీజే సిస్టంల వాడకం అనవసర వాదప్రతివాదాలకు, గొడవలకు, అశాంతి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల మండల పరిధిలో ఎవరైనా డీజే యజమానులు సౌండ్ సిస్టంను అద్దెకివ్వడం గాని, వినియోగించడం గాని చేస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వెనుకాడకుండా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.మండల ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు రాత్రింబగళ్లు కృషి చేస్తున్నారని, ఈ క్రమంలో అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆపదలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలే తీసుకుంటున్నామని ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు. ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.



# రైతులకు ఎరువు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

బి ఆర్ ఎస్ నాయకులు అమ్రాది జగదీష్ ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్02// రైతులకు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ ఎస్ నాయకులు అమ్రాది జగదీష్ అన్నారు.మంగళ వారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైందని ,రైతులు ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్న ఒక్క బస్తా యూరియా కూడా దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది సరైన వానలు కురవక పంటలు సాగు చేయలేని రైతులు ఈ సరైన పంటలు పండించుకుందామని సకాలంలో నాట్లు వేసిన ప్రభుత్వం ఎరువులు సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల గోస అర్థం చేసుకొని యూరియా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుకు ఒక యూరియా బస్తా కాకుండా వారికి సరిపడే విధంగా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దివంగత నేత చెరుకు ముత్యంరెడ్డి కి నివాళి అర్పించిన రామరాజు



గజ్వేల్ సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక ) మాజీ మంత్రి వర్యులు చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఘన నివాళులు అర్పించింది.సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ... చెరుకు ముత్యంరెడ్డి తన వంతుగా రామ నామాలను లిఖించి రామకోటి సంస్థకు అందించిన మహావ్యక్తి అని కొనియాడారు.

# కవిత సస్పెన్షన్ పై కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తాం..



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజాగొంతుక //నర్సాపూర్ సెప్టెంబర్02//పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కవితను బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ కే సి ఆర్ తీసుకున్న నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కే సి ఆర్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,చివరకు ప్రజల ఆశయాలను నెరవేర్చారన్నారు.ఇకనుండి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆయన ధైర్యంగా ఎదుర్కొని తెలంగాణ ప్రజల ఆశయాలను అనుగుణంగా ముందుకు నడుస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కే సి ఆర్ తీసుకునే ప్రతి నిర్ణయం బి ఆర్ ఎస్ పార్టీ కే కాకుండా తెలంగాణ ప్రజల శ్రేయస్సుకు దోహద పడుతుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.ఎంత మంది పార్టీకి ద్రోహం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో గుడికట్టుకున్న బి ఆర్ ఎస్ పార్టీ కి ఎటువంటి ఢోకా లేదని ఆమె స్పష్టం చేశారు.పార్టీ విషయంలో ఎటువంటి బేధాలు లేవని,కవిత సస్పెన్షన్ విషయంలో కే సి ఆర్ తీసుకున్న నిర్ణయం సరైనదన్నారు.

# అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న.



ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట:సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని కుమ్మరి బజార్ లో కేబి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, నాయకులు టైసన్ శ్రీను, సలిగంటి శ్రీనివాస్, కల్లూరి మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత 17 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైరోజు మహేష్, పితాజ్ స్వామి, అనంతల కార్తిక్ మధ్యబోయిన వెంకటేష్, ఖమ్మంపాటి శ్రీనివాస్, గుణగంటి సాయి, సయ్యద్, బైరోజు సురేష్, సగ్గుల లక్ష్మణ్, సతీష్, వుల్లి రాజు, ప్రజాపతి విష్ణు, గుంజ శివ, రెడ్డిపల్లి శివ, ఖమ్మంపాటి మధు, రెడ్డిపల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తొండుపల్లిలో గణేష్ నిమజ్జనానికి ముఖ్య అతిథిగా అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆహ్వానం

శివశంభో గణేష్ యూత్ అసోసియేషన్ ఘన సన్మానంశంషాబాద్, సెప్టెంబర్ 3(ప్రజా గొంతుక) శివశంభో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొండుపల్లిలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయనకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ, “భక్తి, విశ్వాసంతో జరిగే వినాయక నిమజ్జనాలు సాంప్రదాయబద్ధంగా శాంతియుత వాతావరణంలో పూర్తి కావాలని కోరుకుంటున్నాను. యువత ఇలాంటి ఉత్సవాల్లో సమన్వయంతో ముందుండి పాల్గొనడం అభినందనీయం” అని అన్నారు.కార్యక్రమంలో కమల్, గణేష్, వాసు, హర్షవర్ధన్, అర్జున్, మణికంఠ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపోటములు సహజం, కానీ క్రీడా స్ఫూర్తి తప్పనిసరి: “మండల రెవెన్యూ అధికారి అబ్దుల్ రహీం.”

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:02:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో మంగళవారం నాడు, 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను, మండల విద్యాధికారి వరదరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రెవెన్యూ అధికారి అబ్దుల్ రహీం మరియు మండల అభివృద్ధి అధికారి రామ్మోహన్ రావు, ఎస్.జి.ఎఫ్ మండల కార్యదర్శి ఇంతియాజ్, కార్యక్రమ నిర్వాహకులు బి.చంద్రబాను, ఎండీ రఫ్ఫత్, కొండయ్య, స్రవంతి లు హాజరయ్యారు, 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, కోకో, వాలీబాల్, అండర్ 14.17 క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి మాట్లాడుతు, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను ఎంచుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. తద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు పోవాలనీ క్రీడాకారుల మద్యన సోదర తత్వాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. మరియు అదేవిధంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతు, విద్యార్థులలో పోటీ తత్వము భవిష్యత్తులో వారి యొక్క గమ్యస్థానాలను చేరుకోవడానికి ఉపయోగపడుతుందని, క్రీడలను మరియు విద్యను సమానంగా స్వీకరించి పై స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి మాట్లాడుతు, ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే క్రీడల్లో విద్యార్థిని,విద్యార్థులందరూ పాల్గొని వారిలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసి రాణించవలసిన సందర్భమిది అని గుర్తు చేశారు. పాఠశాలలో అనునిత్యము విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకుని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, స్థానిక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మ, ఉపాద్యాయులు మల్లేశం, ప్రశాంత్, రఘుపతి రెడ్డి, లక్ష్మీనరసయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ తెలుగు తేజం - తెలుగు భాషా సేవా పురస్కారం




ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట: పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, కవిరత్న డాక్టర్ పోతుగంటి వీరాచారికి, తెలుగు తేజం తెలుగు భాషా సేవా పురస్కారాన్నిపల్నాడు జిల్లా నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్ వేదికగా తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా పూలమాల, శాలువతో మెమోటో ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.వ్యవహారిక భాషా ఉద్యమపితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతి తెలుగు భాషా దినోత్సవ సంబరాలు పురస్కరించుకొని వివిధ రంగాలలో... తెలుగు భాష తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరం సామాజిక సాహిత్య రంగంలో కృషి చేస్తున్నందుకుగాను, తెలుగుతేజం – తెలుగు భాషా సేవ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ హి పురస్కారాన్ని అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి జాతీయ, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు బంధు మిత్రులు అభినందించారు.



# మల్యాల లో ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్జన్మదినవేడుకలు

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి.యం. కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జన సైనికులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగంతపు నవతేజ్ ఆగంతపు నరేష్ (చిన్ను),మల్యాల నాగరాజు, మల్యాల మనోజ్, బొల్లారపు నరేష్, దూడం శ్రీనాథ్, ముష్కం శ్రీను, అఖిలేష్,బావు రాకేష్,సాయి,సుమంత్,నితిన్,మధు,జున్ను మనోజ్, ఆగంతపు అనిల్, కెంద విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఏరియాలో మెరుగైన బొగ్గు ఉత్పత్తి, రవాణా




ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 2/ కొత్తగూడెం : ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాలో అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఆగస్టు నెలలో నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి, ఆశించిన దానికంటే మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు ఒక ప్రకటనలో .కొత్తగూడెం ఏరియా ఆగస్టు నెలలో 10.41 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి బదులుగా 10.51 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించి, 101% లక్ష్యాన్ని చేరుకుంది. అలాగే, 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు నిర్దేశించిన 57.75 లక్షల టన్నులకు గాను, ఏకంగా 59.21 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి, 103% లక్ష్యాన్ని సాధించింది. ఈ గణాంకాలు సంస్థ యొక్క అంకితభావం, కష్టపడి పని చేసే విధానాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.బొగ్గు రవాణాలో కూడా కొత్తగూడెం ఏరియా వెనుకబడలేదు. ఆగస్టు నెలలో రోడ్డు, రైలు మార్గాల ద్వారా మొత్తం 12.75 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మొత్తం 65.78 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగింది. దీనివల్ల పరిశ్రమలకు, విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా సాఫీగా కొనసాగింది.ఈ గొప్ప విజయానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. అంతేకాకుండా, కొత్తగా అనుమతులు పొందిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కొత్త ప్రాజెక్ట్ ప్రారంభం కావడం వల్ల కొత్తగూడెం ఏరియాలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరిగి, సంస్థ వృద్ధికి తోడ్పడుతుంది వెల్లడించారు.

# ఆర్జీకే శ్రీ విఘ్నహార్థ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 2 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్ప సముదాయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సముదాయంలోని 35,36,37,38 బ్లాక్ లకు సంబంధించిన లబ్ధిదారులు గల్లీ గణేష్ మండపం వద్ద శ్రీ విఘ్నహార్థ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకదంతుడిని దర్శించుకొని అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నాడు బ్రిటిష్ పాలలో మగ్గుతున్న మన భారత దేశ ప్రజలను సంఘటితపరచి, స్వాతంత్ర్య సాధన దిశగా చైతన్య పరచడం కోసం 1893,వ సంవత్సరంలో మహనీయుడు బాలగంగాధర్ తిలక్ ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎవరి ఇళ్లల్లో వారు పూజించుకునే గణనాథుడిని నాటి నుండి నేటి వరకు దేశ ప్రజలంతా ప్రతి ఏట ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని కొనియాడారు. ఎప్పుడూ తమ పనుల్లో బిజీగా ఉండే ప్రజలు ఈ ఉత్సవాలలో భాగంగా అందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొంటూ మన హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం ఆనవాయితీగా మారిందని, అది మనందరికీ ఎంతో గర్వకారణమని కొనియాడారు. మన ఐక్యతను చాటే విధంగా నాటినుండి నేటి వరకు యువత ముందుండి ఈ వినాయక మరియు దుర్గ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రామాచారి, యూత్ సభ్యులు చందు, లడ్డు,పవన్,మహేష్, బన్నీ,రామన్,ముజీబ్,విశ్వతేజ్ (మిట్టు), దివ్యతేజ్ (కిట్టు), రోహిత్,డానియేల్, పిలిప్,ఎజికెల్, మోక్షిత్ (అక్కి), అఖిల్ (నాని), సత్యం, శ్రీధర్,తిరుపతి రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, బాన్స్వాడ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి కుర్చీలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట: వనిత క్లబ్ సూర్యాపేట అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాల సందర్భంగా రెండో రోజు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి దాతల సహకారంతో 16 కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఇసి సింగిరి కొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్,ఐపిసీ చల్లా లక్ష్మీకాంత్, గుండా శ్రీధర్, గుడు గుంట్ల విద్యాసాగర్, ఆర్పీ మిర్యాల సుధాకర్, తోణుకునూరు సంతోష్, జిల్లా గోసేవా ఇంచార్జీ మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, ఈగ వెంకటేశ్వర్లు, బచ్చు పురుషోత్తం, తోట కమల, గుండా ప్రేమలత, సెక్రటరీ పాలవరపూ భవాని, ట్రెజరర్ లకుమారపు పద్మజ వాసవి వనితలు , దాతలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ శరణం. మాత

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్.
నమస్తే శ్రీ అమ్మ భగవాన్ శరణం.



సమస్త మానవాళికి సంపూర్ణ జీవన్ముక్తుని అనుగ్రహించడానికి దీవి నుండి భూమికి దిగివచ్చిన సర్వాంతర్యామి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ల దివ్యమంగళ పాదపద్మములకు మా హృదయపూర్వక నమస్కారాలుమేము కామారెడ్డి శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయం సేవసమితి కామారెడ్డి జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ టీచర్స్ కాలనీ లాంటి అనేక కాలనీలు జలమయమయ్యాయి ఇలాంటి విపత్కర సమయంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ భక్తులు సేవకులు ప్రార్థిస్తూ శ్రీఅమ్మ భగవానుల అనుగ్రహం కోసం ప్రార్థించడం జరిగింది భక్తుల సేవకుల యొక్క ప్రార్థనలకు స్పందించి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానులు వారి యొక్క అనుగ్రహాన్ని సాక్షాత్కార రూపంలో ప్రసాదించారు శ్రీ పరంజ్యోతి భగవతి యొక్క కంటి నుండి నీరు రావడం ప్రారంభమైంది ఈ రూపంలో జగన్మాత తన యొక్క సాక్షాత్కారాన్ని ప్రసాదించారు కామారెడ్డి జిల్లా ప్రజల యొక్క ప్రజల యొక్క కష్టాలను తీర్చడానికి వారిని రక్షించడానికి ప్రత్యక్షంగా ఈ ఆలయంలో కొలువై ఉన్నారని శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానులు తెలియజేసి రక్షించడం జరిగింది అద్భుతాన్ని విన్న కామారెడ్డి జిల్లా ప్రజలు శ్రీ అమ్మ భగవానుల దర్శనం చేసుకొని అద్భుతాన్ని వీక్షించారు ఆ సమయంలో ఎంతో మంది భక్తులు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ ఈ అద్భుతాన్ని చేయడం ద్వారా అమ్మ మా అందరిలో అనువణువులో నిండి ప్రతిక్షణం అవధిలేని ఆనందంతో అంతులేని ప్రేమతో కామారెడ్డి జిల్లా ప్రజలను రక్షించి కాపాడారు ఇంతటి అనుగ్రహాన్ని ప్రసాదించి అమ్మ భగవాన్లు ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారని తెలియజేసిన శ్రీ అమ్మ భగవాన్లకు అనంతకోటి కృతజ్ఞతలుసమస్త మానవాళికి సంపూర్ణ జీవన్ముక్తుని అనుగ్రహించడానికి దీవి నుండి భూమికి దిగివచ్చిన సర్వాంతర్యామి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ల దివ్యమంగళ పాదపద్మములకు మా హృదయపూర్వక నమస్కారాలుమేము కామారెడ్డి శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయం సేవసమితి కామారెడ్డి జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ టీచర్స్ కాలనీ లాంటి అనేక కాలనీలు జలమయమయ్యాయి ఇలాంటి విపత్కర సమయంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ భక్తులు సేవకులు ప్రార్థిస్తూ శ్రీఅమ్మ భగవానుల అనుగ్రహం కోసం ప్రార్థించడం జరిగింది భక్తుల సేవకుల యొక్క ప్రార్థనలకు స్పందించి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానులు వారి యొక్క అనుగ్రహాన్ని సాక్షాత్కార రూపంలో ప్రసాదించారు శ్రీ పరంజ్యోతి భగవతి యొక్క కంటి నుండి నీరు రావడం ప్రారంభమైంది ఈ రూపంలో జగన్మాత తన యొక్క సాక్షాత్కారాన్ని ప్రసాదించారు కామారెడ్డి జిల్లా ప్రజల యొక్క ప్రజల యొక్క కష్టాలను తీర్చడానికి వారిని రక్షించడానికి ప్రత్యక్షంగా ఈ ఆలయంలో కొలువై ఉన్నారని శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానులు తెలియజేసి రక్షించడం జరిగింది అద్భుతాన్ని విన్న కామారెడ్డి జిల్లా ప్రజలు శ్రీ అమ్మ భగవానుల దర్శనం చేసుకొని అద్భుతాన్ని వీక్షించారు ఆ సమయంలో ఎంతో మంది భక్తులు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ ఈ అద్భుతాన్ని చేయడం ద్వారా అమ్మ మా అందరిలో అనువణువులో నిండి ప్రతిక్షణం అవధిలేని ఆనందంతో అంతులేని ప్రేమతో కామారెడ్డి జిల్లా ప్రజలను రక్షించి కాపాడారు ఇంతటి అనుగ్రహాన్ని ప్రసాదించి అమ్మ భగవాన్లు ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారని తెలియజేసిన శ్రీ అమ్మ భగవాన్లకు అనంతకోటి కృతజ్ఞతలు



# ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి కి డిజిటల్ టీవీని బహూకరించిన పూర్వ విద్యార్థిశివకోటివెంకటాచారి

ప్రజాగొంతుక. డెస్క్శివకోటి నర్సయ్య జ్ఞాపకర్థం వారి కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి గారు రామా సహాయం శ్రీధర్ రెడ్డి గారి చొరవతో కొలిశెట్టి సత్యనారాయణ మరియు శ్రీధర్ రెడ్డి గార్ల చేతుల మీదుగా ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ప్రధానోపాధ్యయులు గుగులోత్ లక్ష్మి గారికి డిజిటల్ టీవీ ని అందించడం జరిగినది. ఈ సందర్భంగా కంబాలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డోలి గిరిజ గారు మాట్లాడుతూ పాఠశాలలో ఏఐ తరగతులకు మరియు డిజిటల్ తరగతుల బోధనకు ఉపయోగపడే స్మార్ట్ టీవీ ని బహుకరించడం ఆదర్శనీయం అని. ఇది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్మార్ట్ టీవీ ద్వారా పిల్లలు ప్లే వే మెథడ్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటూ నేర్చుకోగలరని మరియు డిజిటల్ తరగతుల ద్వారా పాఠ్యాంశాలను క్షుణ్ణంగా స్పష్టంగా అర్థం చేసుకోగలరని మరియు ప్రభుత్వము ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ తరగతులకు కూడా స్మార్ట్ టీవీ ఎంతో ఉపయోగపడుతుందని అన్ని తరగతులకు సంబంధించిన గణిత మరియు భాషా సామర్థ్యాలను సాధించగలరు. తరగతి సామర్థ్యాలను సంపూర్ణంగా సాధించగలరని అన్నారు . అంతేకాకుండా పరిసరాల విజ్ఞానముకు సంబంధించిన కీలక అంశాలను దృశ్య రూపంలో చూపించడం ద్వారా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మి గారు మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ టీవీ ని బహుకరించిన శివకోటి వెంకటాచారి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి రవి, సిహెచ్ శ్రీజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలివేలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం గ్రామంలో ఉన్న వైన్స్ సమస్యను పరిష్కరించాలి

ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది కొయ్యలగూడెం గ్రామంలో ఉన్న వైన్స్ సమస్యను పరిష్కరించాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు దోనూరి శ్రావణ్ మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలకు దగ్గరగా ఉన్నటువంటి వైన్స్ మార్చాలని పలుమార్లు ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసిన గాని అధికారులు నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకొని ఆ విద్యార్థులు మత్తుకు బానిస కాకుండా చూడాలని అక్కడి నుంచి మహిళలు నిత్యం స్కూల్ కు ప్రయాణిస్తూ ఉన్నారు. విద్యార్థులను ర్యాగింగ్ చేస్తూ తాగిన మత్తులో విద్యార్థులతో తప్పుగా మాట్లాడుతున్నారు. అటు నుంచి వెళ్లే మహిళలపై తాగిన మత్తులో ఏమి చేస్తారో అని మహికలు బిక్కుబిక్కుమంటు మహిళలు,పాఠశాలకు వెళ్లే విద్యారినిలు భయంతో గత్యంతరం లేక వైన్స్ ముందునుండి పోవాలంటేనే దినదిన గండంగా అయ్యిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. అందుకే ఆ వైన్స్ మార్చాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తిగుళ్ళ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా అధ్యక్షులు చింతల శివ జిల్లా ఉపాధ్యక్షులు వీర్ల రాహుల్ రాహుల్ నరేందర్ ఉదయ్ గాయత్రి శివాని హిందూ రాణి తదితరులు పాల్గొన్నారు.



# గణేశుని ఆశీస్సులు ఉంటే అన్నింటా విజయం

–ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట : గణేశుని ఆశీస్సులు ఉంటే అన్ని పనులలో విజయం సిద్ధిస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 39వ వార్డు సందుబావి బజార్ లోగణేష్ నవరాత్రి ఉత్సవాల పదవ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద నిర్వహించిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, పీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, పందిరి మల్లేష్ గౌడ్, గాజుల రాంబాయమ్మ, యువజన కాంగ్రెస్ నాయకుడు కోల నాగరాజు ముదిరాజ్, కోల లక్ష్మణ్, చందనబోయిన వెంకన్న, సత్యనారాయణ, ఈశ్వర్, బన్నీ, చంటి, హుస్సేన్, అఖిల్, శివ, కోల మంగా, అన్నేపర్తి రాణి, మహేశ్వరి,ఉష తదితరులు పాల్గొన్నారు.



# బి హెచ్ ఈ ఎల్ పలు కాలనీలలో

గణనాథులను దర్శించుకున్న కృష్ణమాచారి,ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం సెప్టెంబర్ 2, వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మరియు కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బీహెచ్ఈఎల్ హెచ్ఐజి కాలనీలో యూత్ అసోసియేషన్ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని పూజల కొరకు చందా అందించారు,భేల్ ఓల్డ్ ఎంఐజి మహాదేవ యూత్ అసోసియేషన్ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని పూజల కొరకు చందా అందించారు, మరియు రామచంద్రపురం ఎల్ఐజి భారతి నగర్ కాలనీలో గణ యువసేన వినాయకుని దర్శించుకుని యువసేన సభ్యులకు పూజా కార్యక్రమం కొరకు చెందాను అందజేశారు, మరియు రామచంద్రపురం బొంబాయి కాలనీ శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కోసం చెందాను అందజేశారు, ఎంఐజి కాలనీ శ్రీ సిద్ధి వినాయక టీం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజా కార్యక్రమం కొరకు చెందాను అందజేశారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్షా చారి, అనిత ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి గ మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించి, ఆ వినాయకుని దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పాఠశాలకు 20, 000రూ చెక్కును అందజేస్తున్న ఆముదాల పరమేశ్ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రధానం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక పరిధి తంగడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టేబుల్ టెన్నిస్ కోర్టు ఏర్పాటు కోసం అభిమాన సంఘం నాయకులు ఆముదాల పరమేశ్ రూ.20 వేల విలువైన చెక్కు ను మంగళవారం అందజేశారు.పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాధికారి ఎలికట్టె గురువారావు ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సంఘం నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఉత్తమ క్రీడాకారులకు 1000 నగదు పారితోషకం అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు డి. భార్గవి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు ఆముదాల పరమేశ్, నందకిషోర్, పర్నే శివారెడ్డి, తోర్పునూరు లింగస్వామి, మర్ల శ్రీశైలం, రెహాన్,పాశం శ్రీకాంత్, జక్కల మహేశ్, సాయి ప్రకాశ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకాష్నగర్ వినాయక మండపాన్ని సందర్శించిన సిపిఐ నేతలు



పూజలో పాల్గొన్న కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్తశంషాబాద్, సెప్టెంబర్ 2(ప్రజా గొంతుక) శంషాబాద్ మండల పరిధిలోని ప్రకాష్నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్తతో పాటు పలువురు నేతలు సందర్శించారు. గణనాథుని పూజలో పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకుడు పర్వతాలు మాట్లాడుతూ, "వినాయక నవరాత్రులు భక్తి, ఐక్యతకు ప్రతీక. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి" అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రేఖ, గణేష్ గుప్త మాట్లాడుతూ, "వినాయక నవరాత్రులు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే వేళ. ప్రజలు, ముఖ్యంగా యువత సత్సంకల్పాలతో ఉత్సవాల్లో పాల్గొనాలి" అని కోరారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ కాముని చెరువులో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

శంషాబాద్, సెప్టెంబర్ 3(ప్రజా గొంతుక)వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ అధికారులు కాముని చెరువులో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఈ ఏర్పాట్లను మాజీ కౌన్సిలర్ అజయ్, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరెంటు వైర్లకు తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తిచేయాలని కోరారు. మున్సిపల్ అధికారులు భక్తుల సౌకర్యం కోసం క్రేన్లు, లైటింగ్, భద్రతా చర్యలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని సూచించారు.



## మొదటి వార్షికోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీనగరం గ్రామంలో గల మూతబడిన సి ఎస్ ఐ ఎయిడెడ్ పాఠశాలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా అప్గ్రేడ్ చేసి పునః ప్రారంభించడానికి గత ఏడాది సెప్టెంబర్ రెండున గ్రామంలోని యువత, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ని కలిసి ఎంపీపీ ఎస్ లక్ష్మీనగరం పాఠశాలగా ప్రారంభమై ఏడాది అవుతున్న సందర్భంగా యువత ఆధ్వర్యంలో పాఠశాలవిద్యార్థుల సమక్షంలో మంగళవారం కేక్ కట్ చేసి, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలుపుతూ మొదటి వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఎంపీపీ ఎస్ లక్ష్మీనగరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ని సాల్వతో సత్కరించి సన్మానించారు. తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన యువకులను ప్రశంసించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కగా విద్యనభ్యసించాలని అందుకు నా వంతుగా పాఠశాలకు సహకరిస్తానని తెలుపుతూ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు . అనంతరం గ్రామ యువత విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు నాగేశ్వరరావు ,హైమావతి మరియు గ్రామ యువత, గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభలువిజయవంతం చేయాలి

మహేశ్వరంలో 26న జరగనున్న మహాసభలపై బి.దేవేందర్ పిలుపుశంషాబాద్, సెప్టెంబర్ 3 (ప్రజా గొంతుక):ఈనెల 26న మహేశ్వరంలో జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగారెడ్డి జిల్లా మహాసభలను ఘనవిజయవంతం చేయాలని యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బి.దేవేందర్ పిలుపునిచ్చారు.శంషాబాద్ సిద్ధాంతిలోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ సమావేశం జరిగింది. అధ్యక్షతన అలమనేటి గోపాల్, కార్యదర్శి ఇలిటం బుచ్చన్న నివేదిక సమర్పించారు. అనంతరం సభ్యుల అభిప్రాయాలతో జిల్లా మహాసభ విజయవంతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా బి.దేవేందర్ మాట్లాడుతూ, "జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉంది. ఇళ్లు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, విద్యా రాయితీలు ఇప్పటికీ లభించలేదు. వృత్తి గౌరవాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా మహాసభల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు.కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ, "జిల్లా కమిటీ పిలుపు మేరకు కట్టుబడి పని చేస్తాం" అన్నారు. అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ, "తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేస్తాం" అన్నారు.కార్యక్రమంలో సలహాదారు కె.యాదయ్య, కోశాధికారి భానుమూర్తి, ఉపాధ్యక్షులు పి.నర్సింహ యాదవ్, సహాయ కార్యదర్శులు యాదగిరి, మద్దూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బీరంగూడలో 25 అడుగుల గణనాథుడు,

ప్రత్యేక పూజలు నిర్వహించిన బీరంగూడ ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు సెప్టెంబర్ 2,సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన 25 అడుగుల భారీ గణనాథుడికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ స్వయంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా భారీ గణనాథుడిని ప్రతిష్టిస్తూ పూజలు, సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 25 అడుగుల గణనాథుడిని ప్రతిష్టించడం విశేషమని పేర్కొన్నారు. గురువారం దండు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనుండగా, పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించనున్నారు.అదే విధంగా సెప్టెంబర్ 6న గణనాథుడి మహా శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అదే రోజు గణనాథుడి చేతిలోని భారీ లడ్డు వేలంపాట, అలాగే స్వామివారి చెంత ఉంచిన ఐదు వెండి నాణాల వేలంపాట జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ యాదవ్,భిక్షపతి, అర్చకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9 న మండల కేంద్రానికి పద్మశ్రీ మందకృష్ణమాదిగ రాక



పెన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం చేయాలి బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూసెప్టెంబర్ 9వ తారీఖున చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే పెన్షన్ దార్ల మహాగర్జన సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాది హాజరవుతారని అలాగే వృద్ధులు వితంతువులు వికలాంగుల చేనేత బీడీ గీత కార్మికుల పెన్షన్ పెంపు కొరకై చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 రూపాయలు నుండి 4000 రూపాయలు వరకు మరియు వికలాంగుల పెన్షన్ 4000 ఉండేది 6000 పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుపై తాడోపేడో తేల్చుకునేందుకు చలో హైదరాబాద్ మహా గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయుటకై యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే సన్నాహక సదస్సుకు వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో పెన్షన్ దారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారుఈ సమావేశంలో దుప్పేల్లి అనిల్ కుమార్ మాదిగ %వీ¬రూ% రాష్ట్ర కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా కో ఇన్చార్జి, దుబ్బ రామకృష్ణ మాదిగ %వీ¬రూ% యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, నల్ల చంద్ర స్వామి మాదిగ %మీ¬రూ% జిల్లా అధ్యక్షులు ఇటుక దేవేందర్ మాదిగ %వీ¬రూ% రాష్ట్ర సహాయ కార్యదర్శి, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు బర్రె శంకర్ మాదిగ, వీరయ్య ,బోయ రామచందర్ దళిత సంఘం నాయకులు, %వీ¬రూ% మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ చీమ కండ్ల శ్రీనివాస్ మాదిగ%వీ¬రూ% మండల ఉపాధ్యక్షులు, ఊదరి శ్యామ్ మాదిగ%వీజీఫీ% జిల్లా అధ్యక్షులు,కోళ్ల జహంగీర్ మాదిగ %మీ¬రూ% జిల్లా నాయకులు, బీకిరణ్ మాదిగ%వీ¬రూ% తాళ్ల సింగారం గ్రామ అధ్యక్షుడు.తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంత సంతోషంగా ఉండాలి



పబ్బు రాజు గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శ్రీ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా దండు మల్కాపుర్ నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు,మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర ముత్యాలు గౌడ్,సభ్యులు ఎల్లంకి సురేష్ చారి,దౌడి లింగస్వామి, నెల్లికంటి శ్రీకాంత్,ఈడ్డుల నరేష్ యాదవ్, చందుపట్ల సాయి నేత,బుర్ర శ్రీకాంత్ గౌడ్, సందగళ్ల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఉత్సవాలలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్




ప్రజా గొంతుక సెప్టెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి మండలం రంగాపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చేవిటిగూడెం మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్.ఈ సందర్భంగా గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని పూజాలు నిర్వహించారు.అనంతరం గ్రామ యువతతో మాట్లాడారు.గణపయ్య నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాటి బాబురావు,గడ్డం ప్రశాంత్, బుక్య సూరిబాబు,తాటి రాజా,కోరం రాంబాబు,ఓరుగటి నరేష్,తాటి దినేష్,తేజవత్ హిమంత్ కుమార్,గుగులోత్ దినేష్,గడ్డం జను,మీడియం అనిల్,గడ్డం హరవీంద్,జారె మహేష్,యర్రగొర్ల వెంకటేష్,బనవత్ ప్రకాష్,గడ్డం నరేంద్ర మరియు కూరపాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండలో వైయస్ 16వ వర్ధంతి వేడుకలు

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి పేద ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్.మండల పార్టీ అధ్యక్షులు.పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య పబ్బు ఉపేందర్ బోస్ కాసుల వెంకన్న బత్తిని లింగయ్య సురేందర్ చెరుకు శివయ్య కొండూరు సాయి కొండూరు భాస్కర్. పలసం సతీష్. చిలుగురి సత్తిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య గాంధీ యూత్ ఆధ్వర్యంలోగణేష్నిమజ్జనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మండలంలో పీపల్ పహాడ్ గ్రామంలో చైతన్య గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రుల గణేశా ఉత్సవం భాగంగా 5 రోజుల పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా నిమజ్జనం చేయబడినది.చైతన్య. గాంధీ యూత్ అధ్యక్షులు.మెట్టు రవీందర్ రెడ్డి.మెట్టు మహేశ్వర్ రెడ్డి .మాట్లాడుతు మా ఉరిలో గత పదిహేను సంవత్సరాలు గా గణేష్ వేడుకలు నిర్వహిస్తున్నామని మా స్వంతంగా మా స్వంత నిధులతో వినాయకుని ఏర్పాటు చేసుకున్నామని భవిష్యత్తులో చైతన్య గాంధీ యూత్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్దం యుగంధర్ రెడ్డి మహేందర్ రెడ్డి. సిసిందర్ రెడ్డి చిదుగుల లింగస్వామి. పకీర్ శ్రీనివాస్ రెడ్డి చీర్క అశోక్ రెడ్డి .మెట్టు చంటి పకీర్ ప్రవీణ్ రెడ్డి,ఏనుగు సాయి రెడ్డి కామిశెట్టి సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత పౌరుల చదువుల పట్ల నిర్లక్ష్యం?




ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 1/కొత్తగూడెం: పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతగా మారింది ఒకానొక దశలో విద్యార్థులు కలెక్టరేట్ గేట్లను తోసుకొని లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరుపక్షాల మధ్య తోపులాట చోటు చేసుకోగా గేట్లు ఎక్కి నినాదాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ జెండాలు ప్రదర్శించారు. ముందుగా కలెక్టరేట్ గేటు ముందు వేలాదిమంది విద్యార్థులతో నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 4 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తూ చవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాక పోవడ%శీ%తో కళాశాల నుండి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తద్వారా వారు చదువులు ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశానికి అవసరమైన భావి భారత పౌరుల చదువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, రాజకీయ లబ్ధి కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న పాలకులు ప్రభుత్వ విద్యను పక్కకు పెడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో మౌలిక వసతులు ఉండటం లేదని, బోధన బోధనేతర సిబ్బంది లేక ప్రభుత్వ చదువులు ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ 8,300 కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో బకాయి మెస్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించుకుంటే దశలవారీ పోరాటాలను చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, జిల్లా అధ్యక్షులు %ంఎ% షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపెల్లి పవన్ సాయి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ వంశీ, సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్, మహేష్, నవీన్ వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025



## కెసిఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం

ప్రజా గొంతుక ప్రతినిధి రాయికల్ టౌన్ కెసిఆర్ హరీష్ రావులపై కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తు కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీ రిపోర్టు వల్ల వారిని ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి, బిజెపి కక్షపూరిత ధోరణి వల్ల కక్ష పూర్వకంగా సిబిఐకి అప్పుజెప్పడాన్నీ తీరుకు నిరసనగా మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ. పట్టణ,మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్,బర్కం మల్లేష్ కోబిఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న కార్యకర్తలు నాయకులు రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు దీంతో శివాజీ చౌరస్తా మెయిన్ రోడ్డు పై ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి కాగా కొద్దిసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనంతరం రాయికల్ ఎస్సై సుధీర్ రావు సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించి అక్కడి నుండి పంపించేయడంతో తెలంగాణా తల్లి విగ్రహం వద్దకు ర్యాలిగా వెళ్లి పూలమాల వేసి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు ,మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ, కన్నక మహేందర్,నాయకులు ఎలుగందుల లింగం గౌడ్ , పోతనేని రాజేందర్ గౌడ్, డా.రఘునాథ్ ,రమాపతిరావు,ప్రశాంత్ రావు, నీలి రమేష్ , సుతారి తిరుపతి,సంతోష్ రావు, సత్యం గౌడ్, శివనీతి గంగారెడ్డి , తలారి బాబ్లు , రాంప్రసాద్ ,భానవత్ వెంకటేష్ , శ్రీనివాస్ రావు ,భూక్య లక్ష్మి, దారవత్ శ్రీను, భూక్యశంకర్ నాయక్,అలుపట్ల లక్ష్మణ్ , సింగిరెడ్డి జలపతి రెడ్డి, ఆకుల నరేష్, దువ్వక సురేష్, భూపతి హరీష్,అంబల్ల రాంరెడ్డి, బేతి లక్ష్మరెడ్డి ,రాజనర్సయ్య, రవీందరరావు, నర్సింగరావు , పెండెం గణేష్ ,నర్సయ్య,వినోద్, మహేష్ , రాంచంద్రం , నరేష్, ముత్యపు రాజు, అరికెల్ల రాజు, లింగన్న,గంగాధర్, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వై యస్ ఆర్ వర్ధంతి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతిని పురస్కరించుకొని గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వై ఎస్ ఆర్ గారు చేసిన సేవలు మరువలేనివి,పేదలకి ఉచిత విద్యుత్,పంట నష్టం జరిగిన రైతులకి భరోసా,పేదలకి ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ప్రారంభించారు,వృద్ధాప్య పింఛన్లు,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్,దళితులు,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను,పేదలకు గృహ నిర్మాణా పథకాలు,ఐటీ రంగం,పరిశ్రమలకు ప్రోత్సాహం,రోడ్లు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ సరసాని తిరుపతి రెడ్డి శనిగారపు మల్లేశం ఇర్నల రాజేశ్వర్ రావు పురంశెట్టి వెంకటేశం రాజయ్యా మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ కొమురయ్య మార్కెట్ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి కొక్కుల జలంధర్ చాడ సత్తయ్య కట్ట లక్ష్మణ్ రావు సింగిల్ విండో డైరెక్టర్ జలంధర్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురంశెట్టి గౌతంరాజ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ నాయకులు రాజారావు గురిజాల బుచ్చిరెడ్డి తాడురి సత్యనారాణ ఆకుల సుమన్ గౌడ్ గడ్డం తిరుపతి రెడ్డి కసారపు ప్రవీణ్ గౌడ్ కోంద్రా గంగారెడ్డి లగపతి రెడ్డి పస్తం నారాయణ సుద్దాల శేఖర్ బుర్ర భూమయ్యా తుల్ల అజయ్ జెల్ల అనిల్ యాదవ్ సత్యనారాయణ రెడ్డి మల్లారెడ్డి రంగు శ్రీను తాడగొండ విజయ్ చెవులమద్ది గంగాధర్ నక్క విజయ గంగమల్లు దేవరకొండ శ్యామ్ సుందర్ గడప రవి సంగెం తిరుపతి ప్రశాంత్ భీమా మహేష్ దాసరి వెంకటేష్ నల్ల విక్రమ్ రెడ్డి ఎనగంధుల రాకేష్ కంది వెంకటేష్ రామడుగు తిరుపతి రాజు రాజేందర్ మ్యాదరి రమేష్ వర్ధ మహేష్ మానల నరేష్ సిరికొండ తిరుపతి తిరుపతి అంజి బైరం రవి కొమురయ్య జలిగామ నరేష్ మరంపెల్లి అర్జున్ నక్క గంగరాజం సాగర్ కందుకూరి శ్రీనివాస్ రవి గంగన్న చాడ వెంకటరమణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం కారణంగా వినాయక నిమజ్జనాన్ని ముందుకు

సెప్టెంబర్ 6న శంషాబాద్ మునిసిపాలిటీలో నిమజ్జనం శంషాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజా గొంతుక):శంషాబాద్ మునిసిపాలిటి కమిషనర్ సుమన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తేది 07-09-2025న చంద్రగ్రహణం ఉన్నందున వేదపండితుల సూచనల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, శంషాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు దేవేందర్, వివిధ పార్టీల నాయకులు, పెద్దలు, పుర ప్రముఖులు, సంబంధిత శాఖల అధికారులు హాజరై చర్చించారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మునిసిపాలిటి పరిధిలోని అన్ని వినాయకుల నిమజ్జనం సెప్టెంబర్ 6వ తేదీనేనిర్వహించబడుతుందని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కమిషనర్ సుమన్ రావు ప్రజలు, భక్తులు పూర్తి సహకారం అందించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ

## ఖబర్దార్ రేవంత్ రెడ్డి నినాదాలతో దద్దరిల్లిన గొల్లపల్లి మండలం



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలకి కాలేశ్వరం ప్రాజెక్టు యొక్క కేసును సిబిఐ కి అప్పగించడం నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే సీ ఆర్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి ఆదేశానుసారం ఈరోజు గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా మరియు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోస్కుల జలందర్, పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూతెలంగాణ ఆత్మ గర్వం కాళేశ్వరం ప్రాజెక్టు కాలేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో కేసీఆర్ గురించి విషపు బీజాలు నాటే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, రైతుల భవిష్యత్ తరాల ఆశ కాళేశ్వరం. కుట్రలతో కుతంత్రాలతో ఈ ప్రాజెక్టును కించపరుస్తూ ప్రయత్నిస్తోంది. ఈ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం కేవలం ప్రాజెక్టు కాదు, ఇది తెలంగాణ రైతుల రక్తంతో చెమటతో నిండిన గౌరవం. కాళేశ్వరం. దాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత. మన నీళ్లు, మన హక్కు. మన భవిష్యత్తు, మన గర్వం. కలిసి కాళేశ్వరాన్ని రక్షిద్దాం. కాలేశ్వరం ప్రాజెక్టు మొత్తం విఫలమైందని మాట్లాడడం సరికాదని, కాలేశ్వరం ప్రాజెక్ట్ అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్ లు, 231 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్లు, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నీటి ఉపయోగం, ఇంత పెద్ద ప్రాజెక్టులో 100 పిల్లర్లలో కేవలం 3 పిల్లర్లు కుంగడాన్ని రాద్దాంతం చేస్తున్నారని, కమిషన్ల పేరుతో కేసీఆర్ గారిని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలియజేశారునిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ దిష్టి బొమ్మ కాల్చే క్రమంలో పోలీస్ లు ఆపే ప్రయత్నం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పాక్స్ చైర్మన్ చంధోలివెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఏ ఎం సి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, ఎరవేణి రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బాలాభక్తుల కిసాన్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఆవరి చందు, కార్మిక శాఖ అధ్యక్షులు సామాల విరస్వామి, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ లింగారెడ్డి, మల్లారెడ్డి, మరియు నాయకులు అలిశెట్టి రవి, మారం రాజశేఖర్, నల్ల శ్యామ్, తూర్పటి రవి, అశోక్ రావ్, చిరంజీవి, భూమన్న, వెంకటి, జలపతి,నగేష్, జలందర్, సత్తన్న, కిరణ్, శోభన్ గౌడ్, రాజేందర్, తిరుపతిమరియు కార్యకర్తలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల హృదయాలలో నిలిచిన మహానేత వైయస్

ఎమ్మెల్యే జారె ప్రజా గొంతుక సెప్టెంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిదమ్మపేట మండలంలో గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా వైయస్ రాజశేఖరరెడ్డి. వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ. డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి. ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం ఆరోగ్య శ్రీ 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేసాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు.

## యూరియా కోసం ధర్నా



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: యూరియా కోసం పిఎసిఎస్ ముందు రైతులు ధర్నా చేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో చోటుచేసుకుంది. గత నాలుగు రోజులుగా మండలంలోని రైతులకు యూరియా అందకపోవడంతో సకాలంలో రైతులకు యూరియా అందజేయాలనే డిమాండ్ తో మండలంలోని రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సొసైటీ గేటు ముందు ధర్నాకు దిగారు. సొసైటీలోని సిబ్బందిని బయటికి తీసుకువచ్చి సొసైటీ గేట్లు మూసివేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ వరిచేలు రెండో కోట ముందు వేయడానికి వచ్చిన ఇంతవరకు చాలామందికి యూరియా దొరకడం లేదని. అలాగే అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి చేలలో మొక్క మొదలు వేయటానికి కూడా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే యూరియా ఎప్పుడు వస్తుందో అనే సమాచారం తెలియక ప్రతిరోజు పనులు పోగొట్టుకుని రైతాంగం తిరగవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ ఎరువు కట్టలు కూడా బయట విపరీతమైన రేటు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ హామీ మేరకు రైతాంగం ధర్నా విరమించారు. రైతంగం అంతా కలిసి వ్యవసాయ అధికారికి, సొసైటీ సీఈఓ కి వినత పత్రం అందజేశారు. అదేవిధంగా రైతాంగానికి ఎరువు కట్టలతో లింకు మందులు అమ్మకుండా చూడాలని కోరారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో పట్టా ఆధారంగా ఎరువు కట్టలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా ప్రశాంతంగా జరగడానికి సహకరించిన సీఈఓ బిందుకు, ఇతర అధికారులు గంగరాజు, సురేషు, నాని లకు రైతాంగం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసు, కే ప్రవీణ్, మట్ట గంగరాజు, విరాట్, పి మల్లమ్మ, కే వెంకటేష్, పి లక్ష్మి, పి కమల, ఎస్ మహేష్, బి సారయ్య, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## 104 ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలి రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 104 ఉద్యోగులు ఐదు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పత్రికా ప్రకటనలో తెలిపారుఅయన మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. వేతనాలు లేక కుటుంబాలు ఆర్థిక కష్టాలు పడుతున్నాయి కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారుతక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మరింత ఆలస్యం జరిగితే రానున్న 20 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 104 ఉద్యోగులు అన్ని క్యాడర్లతో కలిసి హైదరాబాద్లో ధర్నాకు పిలుపునిస్తారు అని హెచ్చరించారు

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 55వ రక్షణ పక్షోత్సవాల అవార్డుల్లో అద్భుత ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 1/ కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఏరియా, రక్షణ పక్షోత్సవాల పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి పలు విభాగాల్లో అవార్డులను గెలుచుకుంది. ఆగస్టు 31, 2025న శ్రీరాంపూర్ లోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సింగరేణి సంస్థ చైర్మన్ %ఃడ% ఎండీ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ గారు మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఉజ్వల్ థా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జె.వి.ఆర్. ఓసీ. %××%: ఉపరితల గనుల గ్రూప్-1 విభాగంలో మొదటి బహుమతి., కిష్టారం ఓసి: ఉపరితల గనుల గ్రూప్-3 విభాగంలో ద్వితీయ బహుమతి, అలాగే గ్రూప్-3 కాంట్రాక్ట్ వర్కర్స్ విభాగంలో మొదటి బహుమతి. పద్మావతి ఖని మైన్: అండర్ గ్రౌండ్ గ్రూప్-1 విభాగంలో ద్వితీయ బహుమతి. కొత్తగూడెం ఏరియా ఎంవిటిసి: మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి.రక్షణకు అధిక ప్రాధాన్యత - చైర్మన్ ఎన్. బలరామ్ . ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ మాట్లాడుతూ, సంస్థలో రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆయన దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించడం గర్వకారణమని అన్నారు. ప్రమాద రహిత కంపెనీగా సింగరేణిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరి పైనా ఉందని, ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైనదని ఆయన నొక్కి చెప్పారు. నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, రక్షణ లేని పని ప్రదేశాల్లో పని చేయమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి చేయదని అన్నారు. అదే సమయంలో ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జి.ఎం. మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియాకు అధిక సంఖ్యలో బహుమతులు రావడం ఎంతో సంతోషంగా ఉందని, రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలే ఈ విజయానికి కారణమని తెలిపారు. భద్రత పెంపుదలకు కార్మిక సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.






# చైతన్య గాంధీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్ మండలంలో పీపల్ పహాడ్ గ్రామంలో చైతన్య గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రుల గణేశా ఉత్సవం భాగంగా 5 రోజుల పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా నిమజ్జనం చేయబడినది.చైతన్య. గాంధీ యూత్ అధ్యక్షులు.మెట్టు రవీందర్ రెడ్డి.మెట్టు మహేశ్వర్ రెడ్డి .మాట్లాడుతు మా ఉరిలో గత పదిహేను సంవత్సరాలు గా గణేష్ వేడుకలు నిర్వహిస్తున్నామని మా స్వంతంగా మా స్వంత నిధులతో వినాయకుని ఏర్పాటు చేసుకున్నామని భవిష్యత్తులో చైతన్య గాంధీ యూత్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్దం యుగంధర్ రెడ్డి మహేందర్ రెడ్డి.సిసిందర్ రెడ్డి చిదుగుల లింగస్వామి. పకీర్ శ్రీనివాస్ రెడ్డి చీర్క అశోక్ రెడ్డి .మెట్టు చంటి పకీర్ ప్రవీణ్ రెడ్డి,ఏనుగు సాయి రెడ్డి కామిశెట్టి సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకుందాం.!

అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం.కమ్మధనంలో అంగరంగ వైభవంగా గణపతి పూజా కార్యక్రమాలు.!అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ దంపతులు.!ఫరూక్ నగర్ రూరల్,సెప్టెంబర్ 02:సంస్కృతి,సాంప్రదాయాలను వర్ధిల్లాలంటే హిందూవులం అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కమ్మధనం గ్రామానికి చెందిన బొమ్మా అంజయ్య గౌడ్...ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మాజి ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మా అరుణమ్మ అంజయ్య గౌడ్ దంపతులు,కుమారుడు వేణుగోపాల్ గౌడ్,వర్ణిక,మనవడు రేవంత్ గౌడ్ లతో కలసి పూజారి నల్లాన్ చక్రవర్తులు విక్రమార్కచార్యులు అరుణ అంజయ్య గౌడ్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉండ్రాల్లా గణనాధుని నవరాత్రి ఉత్సవాలను భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.రోజుకో భక్తులు ప్రత్యేక పూజలతో వినాయకుడి సేవలో తరిస్తున్నారు.పలు గ్రామాల్లో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేస్తూ అటు భగవంతుడి సేవలో ఇటు భక్తుల సేవలో తరిస్తున్నారు.అనంతరం బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ,,,విగ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామం,మండలం, నియోజకవర్గం,రాష్ట్రం,దేశం ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.హిందూవుల ఆరాధ్య దైవాలను భక్తితో పూజించడం తో పాటు మన దేశ పట్టుకొమ్మలైన ఈ సాంప్రదాయాలను పండుగలను కులాల కతీతంగా అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. గ్రామాల్లో మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ అన్నారు.ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నయ్య, మాజి సర్పంచ్ నర్సింలు,గులాబీ శ్రీను,కె.నర్సింలు డి.రాజు,డి నవీన్,సి.శేఖర్,గ్రామ యువకులు,మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# సాయి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిఈ రోజు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, గ్రామీణ ఉపాధి శాఖ మంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు మన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పీర్జాదిగూడలో మా ఫౌండేషన్ అనాధాశ్రమం లో బోడుప్పల్ జనసేన పార్టీ అధ్యక్షులు వంగరి సాయికుమార్ (మేడ్చల్ ఇంచార్జ్) ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా గిరి జనసేన పవన్, చిన్ను రమేష్, కృష్ణ ,సురేష్, కిరణ్ ,విగ్నేష్, తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది



# భక్తిశ్రద్ధలతో గణపతి హెూమం

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 2)గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాపన్నపేట నవయువ సేవా సంఘం గణేష్ మండపం వద్ద మంగళవారం పూజలు కొనసాగాయి. అర్చకులు డిగంబర శర్మ,శేషాద్రి శర్మల ఆధ్వర్యంలో గణపతి హెూమం వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజ అంగరంగ వైభవంగా సాగింది. పలు ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. గణపతి హెూమం దాతగా లింగంపేట నరేందర్ గౌడ్,అన్నప్రసాద దాతగా గజవాడ రాజేశ్వర్ గుప్తలు వ్యవహరించారు. నిర్వాహకులు,గ్రామస్తులు,తదితరులున్నారు.



# కార్మిక ,మైనింగ్ సంక్షేమ శాఖ మంత్రి వివేక్ కి గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం. డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్.

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ, మైనింగ్ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్. అనంతరం మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని, పాడి పశు వులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన గొర్రె కాపరులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల ,విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం కార్మిక శాఖ మరియు మైనింగ్ సంక్షేమ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గొల్ల కురుమలకు తగిన న్యాయం చేస్తానని అన్నారు ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేటి రవి, భీమారం మండల తాజా మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్, నియోజకవర్గ అధ్యక్షులు పోతం సంబంధం యాదవ్, మండల అధ్యక్షులు వేల్పుల పర్వతాలు, కొమ్ము లింగన్న యాదవ్, పుష్కమల్ల శ్రీనివాస్ ,కొత్త సత్తిరెడ్డి,యూత్ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ యాదవ్, రాజేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# 30 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు,

పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ ,ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం సెప్టెంబర్ 2,గతంలో ఉన్న డ్రైనేజీ సమస్యను నేటితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ప్రకారం ఈరోజు రామచంద్రాపురం డివిజన్ లో ఉన్న సాయి జ్యోతి నగర్ కాలనీ రోడ్ నంబర్ 7,8 లో సుమారు 30.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం జలమండలి మేనేజర్ లోకేష్,సిబ్బంది నాయక్ మరియు కాలనీ అధ్యక్షులు అశ్విన్ గౌడ్,వెంకట్ రెడ్డి మరియు కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే కాలనీ లో ఇంకా మిగిలి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు దశల వారీగా పూర్తి చేస్తా అని హామీ ఇచ్చారు.అలాగే సీసీ రోడ్ కూడా మంజూరు చేయించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అనంతరం సీసీ రోడ్ వేస్తా అని హామీ ఇచ్చిన్ కార్పొరేటర్.వారితో సత్తయ్య గౌడ్,రాజనర్సింహ,బలరాం,ప్రసాద్,శేఖర్ రెడ్డి,మురళి రెడ్డి,శ్రీనివాస్,మోహన్,ఆర్వీ రాజు,బేగరి పెంటయ్య,జహంగీర్,నీలి రాజు తదితరులు.





# అంగరంగ వైభవంగా గణేశుని పూజా కార్యక్రమం

గణనాథుడి దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు %-% నాయకులు ప్రత్యేక పూజలుషాద్‌నగర్, సెప్టెంబర్ 2,(ప్రజా గొంతుక):షాద్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో గణేశుని పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై గణనాథుడి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగిళ్ల వెంకట్, బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, షాద్‌నగర్ డివిజన్ బీసీసీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్, బీసీ సేన షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, అభివృద్ధి, ఐక్యత కలగాలని ఆకాంక్షించారు. సమాజంలో సౌభ్రాతృత్వం పెరగాలని, గణేశుని పూజలు ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానికులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని గణనాథుడిని భక్తి శ్రద్ధలతో ఆరాధించారు.



# హాలియాలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:02 హాలియాలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు హాలియాలోని అక్షర కిరణం మానసిక వికలాంగుల మధ్యలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు హాలియా పట్టణానికి చెందిన వంశీ మహి వర్ధన్ గోల్డ్ వర్క్స్ యజమాని తాళ్లపాక బాలకృష్ణ ఆచారి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హాలియా పట్టణానికి చెందిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రజా గొంతుక రిపోర్టర్ షాకీర్ ,మహ్మద్ ఇస్మాయిల్, గుంటోజు హరి కుమార్, కొత్తూరు అజిత్ కుమార్, సాయి,మధు,నరేష్, పేరూరు గ్రామానికి చెందిన ఎడవల్లి వినోద్ కుమార్ ముత్తూట్ మినీ ఎల్లో మేనేజర్ శివకుమార్ గార్లపాటి మహేష్ , రంజిత్ పాల్గొనడం జరిగింది పవన్ కళ్యాణ్ ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి ముఖ్యమంత్రి హెూదాలో చూడాలని కోరిక ఉంది అని అన్నారు






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# రేషన్ కార్డులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 02 సెప్టెంబర్ 2025. నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను మంగళ వారం చెన్నారావుపేట మండలంలోని, లింగపురం గ్రామంలో, రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించారు. ముత్యాల సాంబయ్య రూపాయలు 30,500/- మరియు మరియు గోపతి స్వప్న లకు రూపాయలు 16,500/- లను సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పంపిణి చేయడం జరిగింది. లింగాపురం గ్రామంలో నూతనంగా 65 రేషన్ కార్డులు మంజూరు చేశారని, ఈ రోజు పంపిణి సందర్భంగా మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రుణపడి ఉంటామని, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని, మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ఆయన అన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. 65 కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా యాడ్ చేసి మంజూరి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,బొడ్డుపెల్లి రవి, అమిరెడ్డి జయకుమార్,బొంత రాజు,ఒరంగంటి కమలాకర్,నరిగే శ్రీనివాస్,గొట్టే శివకుమార్,చేలగోల దూడయ్య,రాజు,గొట్టే ఐలయ్య,పోతు శ్రీనివాస్,మూగల రాజకుమార్,తలేబోయిన యాకయ్య,చిన్నాల రవి పంచాయతీ కార్యదర్శి అనిత కారోబార్ లచ్చన్న తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం,

బీసీలకు న్యాయం చేసిన సీఎం, బీరంగూడలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సవం,ప్రజా గొంతుక నిష్పత్తినిది యువకిశోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 2 అమీన్పూర్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్ట సవరణ చేసి, బిసిలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీరంగూడ శివాలయం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు.పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు, అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బీరంగూడ శివాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆత్మ కమిటీ సభ్యుడు మన్నె రవీందర్, అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ సెక్రటరీ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు దొంతి అశోక్, భిక్షపతి, దీపక్ గౌడ్, ప్రకాష్, శ్రీనివాస యాదవ్, ఈశ్వర్ రెడ్డి, కృష్ణయాదవ్, శ్రీనివాస్, శ్రీధర్, రామచంద్రారెడ్డి, గౌస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో సేవా జ్యోతి వెలిగిస్తున్న అంజనీమాత సేవాసమితి



18 ఏళ్లుగా నిరంతర సేవా కార్యక్రమాలు %-% జాతీయ, అంతర్జాతీయ అవార్డులతో గౌరవం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో గత 18 ఏళ్లుగా సామాజిక సేవకు అంకితభావంతో నిలుస్తున్న అంజనీమాత సేవాసమితి ప్రాంతీయ ప్రజలలో విశేషమైన గుర్తింపు పొందింది. శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమితి, ఉత్తర కోనేరులోని పురాతన ఆంజనేయస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ పూడికను తొలగించి, చుట్టూ గోడ కట్టి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, పూజా కార్యక్రమాలు, పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ద్వారా భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతోంది.ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలుకార్తీకమాసంలో ప్రతిరోజూ ఆకాశదీపం వెలిగించడం, గోపూజ, తులసీ పూజ, లక్ష దీపారాధన, గంగా హారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత నిష్ఠతో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించడం, సీతారామ కళ్యాణాన్ని మహిళల ఆధ్వర్యంలో ఘనంగా జరపడం, దసరా నవరాత్రుల సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు, మహిళా రైతులను సన్మానించడం వంటి విశిష్టమైన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది ఉచితంగా మట్టి గణనాథ విగ్రహాలను పంపిణీ చేయడం సమాజంలో పర్యావరణ హిత దృక్పథాన్ని పెంపొందిస్తోంది.సేవా కార్యక్రమాల్లో ముందంజసమాజ సేవలో భాగంగా వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలలో సంక్రాంతి, దీపావళి, రాఖీ వంటి పండుగలను జరుపుతూ నిరుపేదలకు ఆనందాన్ని పంచుతున్నారు. అనాథ పిల్లలకు రాఖీలు కట్టి మానవతా విలువలను ప్రోత్సహిస్తున్నారు. యువతలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనేకసార్లు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వందలాది మంది రోగులను ప్రయోజనం చేకూర్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఏటా మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం, మహిళా దినోత్సవం సందర్భాలలో కూడా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం విశేషం.మానవతా దృక్పథంఅనాథలు, నిరుపేదలు ఆశ్రయించేందుకు ఈ సమితి ఎప్పుడూ ముందుంటుంది. అంతేకాక, సమితి సభ్యులు తమ మరణానంతరం నేత్రదానం చేస్తామని ప్రతిజ్ఞ చేసి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.అవార్డులతో గౌరవంసేవా కార్యక్రమాల పట్ల కట్టుబాటు, అంకితభావం గుర్తించి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారు “స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు”ను అందజేశారు. అదేవిధంగా వల్లూరి ఫౌండేషన్ వారు “బంగారు నందుల” అవార్డుతో సత్కరించారు.ప్రజాప్రతినిధుల అభినందనఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సమితి సేవలను అభినందిస్తూ ఆలయ అభివృద్ధి కోసం సహకారం అందిస్తున్నారు. ప్రముఖ కవి, ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సామాజిక సేవకుడు మండికారి బాలాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సమితికి బలంగా వెన్నుదన్నుగా ఉన్నారు.మహిళలే అగ్రభాగంలోఈ సమితికి అధ్యక్షురాలిగా రాజపుత్ర సునీతబాయి, ప్రధాన కార్యదర్శిగా దాసపత్రి శకుంతల, కోశాధికారిగా ఓబులశెట్టి హేమలతలు సేవలందిస్తున్నారు. ఉపాధ్యక్షులుగా శివ్వా కృష్ణవేణి, సంగీతాబాయి, చంద్రకళ, మంగమ్మ, లక్ష్మీబాయి, దుర్గాబాయిలు చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# శ్రీ విఘ్నేశ్వర ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



ఉప్పల్ నియోజక వర్గం ప్రజా గొంతుక ప్రతినిధిగణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిన్న ఉప్పల్ నియోజకవర్గం లోని అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లాపూర్ ఓల్డ్ విలేజ్, భవన్ నగర్ కాలనీ ,మేకల శివకుమార్ ,టీం చండియా నగర్, నాగలక్ష్మి నగర్ ,శివాజీ సోల్జర్స్, చిరంజీవి లడ్డు ,ఓల్డ్ మీర్పేట్ ,కే ఎల్ రెడ్డి నగర్, మీనా నగర్ కాలనీ వెల్ఫేషన్, బన్నీ ముదిరాజ్ పలు కాలనీలో సందర్శించి గణనాధి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అనంతరం గణనాధునికృప ప్రతి ఒక్కరి పైన ఉండాలని ఇకనుండి మీ జీవితమంతా కూడా సుఖమయం కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

# కే సి ఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తాం..



బి ఆర్ ఎస్ నాయకులు అజ్మత్ అలీ ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్02//కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎమ్మెల్సీ కవితను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ కే సి ఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తాం అని బి ఆర్ ఎస్ నాయకులు అజ్మత్ అలీ అన్నారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తప్పు చేస్తే కుటుంబ సభ్యులైనా సహించేది లేదని కే సి ఆర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. కన్న కూతురు కంటే కష్టాల్లో పార్టీకి అండగా ఉన్నకార్యకర్తలు ముఖ్యమని కే సి ఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తాం అని ఆయన తెలిపారు.



# వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ

గాజులరామారం సెప్టెంబర్ 02 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంగాజులరామారం డివిజన్ పరిధిలోని మహదేవపురం చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు.కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్సీలు, అధికార ప్రతినిధులు, స్పోక్ పర్సన్ లు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు దగ్గరగా ఉండి అభివృద్ధి పథకాలను అందించిన మహానేత అని. ఆయనను గుర్తు చేసుకుంటూ విగ్రహావిష్కరణ చేయడం ఎంతో గర్వకారణం” అని పేర్కొన్నారు. “వైయస్ ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మహదేవపురం చౌరస్తా ప్రాంగణంలో వైయస్ విగ్రహం ఏర్పాటు చేయడం స్థానిక ప్రజల దీర్ఘకాలిక కోరికగా ఉందని, నేడు ఆ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీమంత్రి శైలజనాథ్, ఏపీ అధికార ప్రతినిధి. స్పోక్. పర్సన్ ఆరే శ్యామల, ఏపీ అధికార ప్రతినిధి. స్పోక్. పర్సన్ కారుమూరి వెంకట్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,బనగానిపల్లి వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే. కాటసాని రామిరెడ్డి, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్, వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగంగుల అంజలి యాదవ్,విగ్రహ దాత పి రామచంద్ర రెడ్డి, మహాదేవపురం కాలనీ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి, సాతాల గోపాల్, మల్లు సురేంద్ర రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, నాయకులు రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ పేరు మీద మొక్కలు నాటుదాం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ అమ్మ పేరు మీద మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని పలువురు అన్నారు.మంగళవారం రాయికల్ మండల వ్యాప్తంగా అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కాగా మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... సమాజంలో అమ్మ అంటే అందరికీ గౌరవమని,ఇలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడ గాలిని అందిస్తుందని, పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని, మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఉపాధ్యాయులు హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్, నాయకులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మడికొండ చౌరస్తాలో మాజీ

## ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి





ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాజీపేట మండలం మడికొండ కాంగ్రెస్ పార్టీ 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్ ఆధ్వర్యంలో మరియు 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు మరియు కాంటెస్ట్ కార్పొరేటర్స్ వస్కుల శంకర్,బైరి లింగమూర్తి,ఓ బి సి వైస్ చైర్మన్ నార్లగిరి కుమారస్వామి,దువ్వ విజయ్,బిల్లా రవీందర్,మెట్టుగుట్ట రామాలయం చైర్మన్ పల్లపు అర్జున్,గుర్రం అమర్నాథ్,కొత్త కృష్ణారెడ్డి,కంచనపల్లి వెంకటయ్య,పెనుకుల వినయ్,జిట్ట చంటి,నర్రా భాను,కళ్లెపు నరసయ్య,ముంజ రమేష్,భోగి మహేష్,నీలం వేణు,లక్ష్మీనారాయణ,వేణు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు కు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లింగోజిగూడెం లో ఘన స్వాగతం పలికారు. నిజం అండతో చెలరేగిన రజాకార్లు సృష్టించిన మారణ హెూమానికి ఒక సజీవ సాక్ష్యం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, గుండ్రంపల్లి గ్రామం. రజా కార్ల దురాగతాలను అడ్డుకునేందుకు రక్తం చిమ్మించింది ఈ గ్రామం. రజాకార్ల నాయకుడు కాసిం రజ్వీ తన అనుచరులతో మహిళలపై అత్యాచారాలకు లెక్కే లేదు తన ఆగడాలకు అడ్డుగా వచ్చేవారిని నిర్దాక్షణంగా నరికి చంపి గుండ్రంపల్లి గ్రామంలో గల బావిలో పడేసేవాడు సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ చరిత్రలో ఒక చిరస్మరణీయమైన రోజు నిజాం పాలన నుంచి సర్దార్ పటేల్ అండతో విముక్తి పొంది హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగమైన రోజు. సెప్టెంబర్ 17 న, తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు ఆ యొక్క గుండ్రంపల్లి గ్రామాన్ని సందర్శించే క్రమంలో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపే కార్యక్రమంలో మార్గమధ్యంలో కాసేపు చౌటుప్పల మున్సిపాలిటీ లోని లింగోజిగూడెం 3 వ వార్డు కార్యకర్తలతో ముచ్చటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ భూర నర్సయ్య గౌడ్ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య దోనూరి వీరారెడ్డి రమణ గోని దీపిక ముత్యాల భూపాల్ రెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య వనం ధనంజయ ఊదరి రంగయ్య గుండబోయిన వేణు బుడ్డ సురేష్ తోకల సాయి నల్ల శివప్రసాద్ అమృతం దశరథ పర్నే గాయత్రి ఊదరి శారద బత్తిని విజయలక్ష్మి శేఖర్ రెడ్డి మల్లేశం రమేష్ 28వ మరియు 29 వ,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల పరిసరాలను ఎంపిడివో చిరంజీవి, ఎంఈవో శ్రీపతి రాఘవులు మంగళవారం పరిశీలించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో పాఠశాల ఆవరణలోకి నీరు చేరి బురుద అవుతుందని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి అధికారులకు వివరించారు.గ్రామంలో నుంచి పాఠశాల మైదానంలోకి వర్షపు నీరు వచ్చి,నిలుస్తోందని చెప్పారు. పాఠశాల ఆవరణలో తహసీల్దార్ మొక్కలు నాటి, పరిశుభ్రత పనులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను ఎంఈవో పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.





# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ అజయ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ సోషల్ సమీక్షంలో గణేష్ నవరాత్రులు ఆరవ రోజు పూజా కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,డిప్యూటీ కొత్త కిషోర్ అన్నఅలాగే ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు,23వ డివిజన్ రా సాల వెంకటేష్ ,13 డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ జొన్న రాజు విచ్చేశారు. అనంతరం భూపతి సారయ్య ఆధ్వర్యంలో వచ్చిన అతిథులకు శాలువాలతో సత్కరించి గణపతి పూజలో పాల్గొనడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఇంకా ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు బి దుర్గయ్య ,కమిటీ సలాదారుడు ఎండి గఫర్, ప్రధాన కార్యదర్శి ఈ ముత్యాలు ,కోశాధికారి వెంకటేష్ ,మల్లేష్ ,సాయిలు మహేష్ ,ఆంజనేయులు ,అంజి మరియు కాలనీ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రామకృష్ణాపూర్ లో డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం కార్మిక మైనింగ్ శాఖామంత్రి వివే వెంకటస్వామి ఆర్కె సి ఓ ఏ క్లబ్బులో 230 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసినారు అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సన్న బియ్యం పదకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుంది బిఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు ,ఒక డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చెయ్యలే..బీద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది.బిఆర్ఎస్ లక్ష్యం ఒక్కటే ఉండే తెలంగాణ సంపదను దోచుకోవడం,ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకోవడం.కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో చెన్నూరు లో రైతుల పంటలు మునిగిపోతే గత బిఆర్ఏస్ నాయకులు ఏనాడు పట్టించుకోలే.కేవలం కమిషన్ల కోసమే కేసీఆర్ తుమ్మిడి హేట్టి నుండి కాళేశ్వరం కు ప్రాజెక్ట్ ను తరలించారు.ఫర్టిలైజర్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.అర్హులందరికీ డబుల్ బెడ్రూం,ఇందిరమ్మ ఇండ్లు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది.కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో ప్రతి ఏటా వర్షాకాలంలో చెన్నూరు ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వరదల తో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం అందిస్తాం.గత ప్రభుత్వం లో పంటలు మునిగినప్పుడు ఏ ఒక్క బి ఆర్ ఎస్ నాయకులు వెళ్ళి పంటలను చూడలేదు.పదివేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయించి ఆర్ ఎఫ్ సి ఎల్ రీ ఓపెన్ చేయించాం.బిజెపి,బి ర్ ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు.రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటు.రెండు పార్టీలు కలసి గల్లిల్లో కాదు ఢిల్లీ లో ధర్నా చేయాలి. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు సంబంధిత అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు









# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి, కుంకుమ పూజ కార్యక్రమం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘము వినాయకుని వద్ద ఆర్యవైశ్య యూత్ ఓదెల మండల అధ్యక్షులు పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి గణపతి పూజ, కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలోజు శ్రీనివాస్ శర్మ అయ్యగారు గణపతి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళామణులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం మహిళలు పుల్లూరి పృథ్వీరాజ్ కు ఆశీర్వచనాలు అందించి ఆయన సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామస్థులు, సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గణేశ్ నిమజ్జనం శాంతియుతంగా జరపాలి కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్జగిత్యాల జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలో చింతకుంట చెరువు, కోరుట్లలో పెద్దవాగు, మెట్పల్లిలోని వట్టి వాగు, రాయపట్నం బ్రిడ్జి ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిమజ్జన ఘాట్ల వద్ద ప్రజలకు తాగునీరు, లైటింగ్, శానిటేషన్ వంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిమజ్జన%శీ% కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అదికారులను ఆదేశించారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ వారికి జిల్లా కలెక్టర్ సూచించారు.మున్సిపల్,విద్యుత్, రెవెన్యూ అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందివినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పూర్తి కావడానికి పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పి అన్నారు.నిమజ్జన కార్యక్రమాలు అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమజ్జన కార్యక్రమాల ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయముతో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని జిల్లా ఎస్పి గారు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక శాంతియుతంగా సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని జిల్లా ఎస్పి కోరారుఈ కార్యక్రమమంలో ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డీఎస్పీలు రఘు చందర్, రాములు, పోలీస్, రెవిన్యూ ,మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు







# మాజీ కౌన్సిలర్ కానిశెట్టి శైలజ భాస్కర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ హనుమాన్ నగర్ 18 వ వార్డులో జై శివపార్వతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కమిటీ నిర్వాహకులు వందనపు వెంకటేశ్వర్లు జ్యోతి, దానూరి లింగారెడ్డి శోభ , గోధుమ గడ్డ మమత రవీందర్ రెడ్డి.,ప్రస్తుతం కవిత యాదగిరి గంగమ్మ నన్నూరి శ్రీనివాస్ మాధవి ,దాడి దీప్తి లక్ష్మి రాజి సంధ్యా రమణ గౌరీ , బండి సుజాత స్వామి ప్రసాదం కవిత సందీప్ కుమార్ మీసాల సత్యనారాయణ గౌరీ రుద్రవరపు విజయ రుద్ర శివ జానీ శ్యామ్ సాయికుమార్ కార్తీక్ సాయి చరణ్ రాహుల్ విగ్నేష్ బన్నీ గర్పాస్ వెంకటేష్ పావని బాలాజీ స్వీట్ హౌస్ , తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025

# పటాన్‌చెరులో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు సెప్టెంబర్ 2,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చక్, పటాన్‌చెరు నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ నాయకులు మాట్లాడారు.తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం, దేశంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా, లక్షలాది ఎకరాల భూమికి నీరందిస్తూ, రైతుల పంటలకు ప్రాణవాయువులా మారిందని తెలిపారు. అలాంటి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ సి.బి.ఐ విచారణకు అప్పగించడం, అసలు రైతు శ్రేయస్సు పట్ల ఉన్న ద్వేషానికి నిదర్శనమని పేర్కొన్నారు తెలంగాణను వెనక్కి నెట్టడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు విజయవంతం కావని, రాష్ట్ర ప్రజలు మళ్లీ మళ్లీ కేసీఆర్ పట్లనే నమ్మకం ఉంచారని వారు స్పష్టం చేశారు.రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, దళిత బంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి పథకాలు కేసీఆర్ ముందు దృష్టి నాయకత్వం ఫలితమని గుర్తు చేశారు. ఈ పథకాల వల్లే తెలంగాణ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇవన్నీ మూసివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ కోసం అన్నీ అంకితం చేసి పనిచేస్తున్న కేసీఆర్ ని దెబ్బతీయాలన్నది కాంగ్రెస్%-%బీజేపీల లక్ష్యం మాత్రమేనని, ప్రజలు దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని వారు గట్టిగా హెచ్చరించారు,కాంగ్రెస్ కుట్రలతో భయపడకుండా, తెలంగాణ రైతు%-%ప్రజల కోసం కేసీఆర్ ఎప్పటికీ పోరాటం చేస్తారని, ఆయనకు బలంగా అండగా నిలబడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , మెట్టు కుమార్ యాదవ్ , బాల్ రెడ్డి , ఐలాపూర్ మాణిక్ యాదవ్ , పృధ్విరాజు , మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ , శ్రీనివాస్ రెడ్డి , అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్, శ్రీశైలం , చెన్నా రెడ్డి , శ్యామ్ , ప్రింటర్ యాదవ్ , గోవర్ధన్ రెడ్డి , వెంకటేశం గౌడ్ , మీ రాజ్ ఖాన్ గారు, సురేందర్ గౌడ్ , శివరాజు , కొత్తపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.








## వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:02వినాయక నిమజ్జన ప్రాంతం వల్లభరావు చెరువును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ తో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్జిల్లాలో రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి జిల్లా ఎస్పీనిమజ్జన ప్రాంతానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్,భారీ కేడింగ్, క్రేన్లు,తాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్ల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలునిమజ్జన ప్రాంతాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ఏవైన అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే స్పందించడానికి అందుబాటులో గజ ఈతగాళ్ళునిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలుఅన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు.చేపడుతున్నారు

## మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఉప్పల్ నియోజక వర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకనగర్ డివిజన్ నందు గత 16 సంవత్సరాలుగా గణపతి నవరోత్సవాలు కొంగర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది.



ఈరోజు గణపతి నవరోత్సవాలు భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి చిల్కానగర్ మాల సంఘం సీనియర్ సభ్యు లు కొంగర రామచంద్రం చిల్కానగర్ మాల సంఘం సభ్యులందరికీ ఆహ్వానించి సాల్వలతో సత్కరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



## నందికొండలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ....

ఘన నివాళులర్పించిన వైయస్సార్ అభిమానులునల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:02నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఘన నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసి అభివృద్ధి పథకాలకు నాంది పలికిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని, రైతులకు అండగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన అందించిన పథకాలు రైతులకు అండగా ఉచిత విద్యుత్, పంటల రుణమాఫీ, జలయజ్ఞం ద్వారా నీటిపారుదల అభివృద్ధి, ఫీజు రీయంబర్స్మెంట్, వైద్యం, ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ లు, మహిళా సంక్షేమ పథకాలు, పరిశ్రమల అభివృద్ధికి పునాది తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు, ఎర్రబోయిన సురేష్, విజయ్, బద్రి,రమావత్ బాలాజీ నాయక్, పిల్లి పాక రమణ, శివ నాయక్, ఎర్రబోయిన రాజు, సపావత్ కార్తీక్, రాయపూడి విజయ్,సత్యాల వెంకటేష్, కారంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల- అంబాల హన్మకొండ హైవే నీ దిగ్బంధం చేసిన కోకొండ గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక ప్రతినిధి /పరకాల సెప్టెంబర్ 02 :హనుమకొండ జిల్లా పరకాల మండలం కౌకొండ గ్రామానికి వచ్చే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి పై ధర్మ సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, లు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి అంబాల పరకాల హైవే వెల్లంపల్లి క్రాస్ రోడ్డుపై శాంతియుత నిరసన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం అఖిలపక్ష నాయకులు, ఇనుగాల దిలీప్, తోట రాజయ్య, మేకల విష్ణు లు మీడియాతో మాట్లాడుతూ కౌకొండ గ్రామ నికి గత రెండు సంవత్సరాల క్రితం 2023 లో రోడ్డు నిర్మాణం కోసం పని ప్రారంభించి కంకర పోసి అర్ధాంతరంగా పని మధ్యలోనే బీటీ వేయకుండా ఆపివేయడం జరిగింది. రోడ్డు పని పూర్తి చేయాలని అనేకసార్లు ఎమ్మెల్యే ని కలవడం జరిగింది, జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా ఎవ్వరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామంలో ఉన్న ప్రజలకి రోడ్డు ప్రమాదకరంగా మారి అనేకమంది గాయాలపాలై, రోగాల పాలై, ప్రాణం మీదికి వచ్చింది. ఇంత పెద్ద నష్టానికి కారణం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాబట్టి, వారికి ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతు మీద వర్షం పడ్డట్టు స్పృహలో లేని పాలన చేస్తున్నాడు. ఇకనైనా స్పృహ తెచ్చుకొని బుద్ధి తెచ్చుకొని కౌకొండా ప్రజల సమస్యను పరిష్కరించాలని హైవేపై ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వారం రోజుల్లో పని పూర్తిచేయలేని ఎడల కౌకొండ గ్రామ ప్రజలందరం కలిసి పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్ష చేస్తామని ఎమ్మెల్యే కి డిమాండ్ చేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి మా లక్ష్యం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చుక్క సూర్యం, మేకల కోమాల, గోల్కొండ నిఖిల్, ముక్కెర రాకేష్,విజయ్, శోభన్ రాజ్, అల్లే లింగయ్య,గోల్కొండ అభిలాష్, చుక్క రాజయ్య, జన్నారపు సాంబయ్య, చుక్క శంకర్, చుక్క బాలు, మేకల తేజ, గ్రామ ప్రజలు కోలేపాక రాజయ్య, మట్టెడ ప్రభాస్, మేకల అజయ్, పూరెల్ల అఖిల్, బాలు, విరాట్, చెన్నారపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు సెప్టెంబర్ 1వ తేది నుండి 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## ఐ.ఎం.ఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై అవగాహన

కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు చేతులమీదుగా కరపత్ర ఆవిష్కరణ ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల విజయ హాస్పిటల్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రేగొండ ప్రియాంక ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు డెంగ్యూ వ్యాధి గురించి అనవసరమైన అపోహాలు భయాలు పెట్టుకోకుండా సరైన సమయానికి సరైన ట్రీట్మెంట్ తీసుకోవడమే ముఖ్యం డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వస్తుంది నోసలు పై ఎక్కువ నొప్పితో తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు ఉంటాయి అలాగే దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలి వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు అసలే వర్షాకాలం అందులో సీజనల్ వ్యాధులు డెంగ్యూ వ్యాధికి గురికాదకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రేగొండ ప్రియాంక, రేగొండ శిరీష్,డాక్టర్ అనుపరావ్,కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు కొంతం రాజం మాజీ కౌన్సిలర్లు ఆడేపు మధు, నాగభూషణం, బద్ది మురళి,ఏ ఆర్ అక్బర్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కల్లూరు రాయికల్ బ్రిడ్జిని పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల మండలంలోని కల్లూరు రాయికల్ గ్రామాలను కలిపే కల్లూరు వాగుపై ఉన్న బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయి జల దిగ్బంధం అయ్యింది. సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం కల్లూర్ బ్రిడ్జిని పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బ్రిడ్జి దగ్గర పూర్తిగా గుర్రపు డెక్క నిండి పోయి వాగు నీరు బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తుందని తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణారావు వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, జనార్ధన్, రసూల్, లక్ష్మణ్,తదితరులు వున్నారు.



## మహానేతకు వర్ధంతి నివాళి

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఎంతటి మహానేత కాకపోతే ఆయన మరణ వార్త విని కొన్ని గుండెలు ఆగుతాయి.ఆయన తిరిగిరాని లోకానికి పోయి నేటికి 12సంవత్సరాలు పూర్తి అయినా ఆయనను గుర్తుచేసుకుని తడవని హృదయం అంటూ ఉండదు. పేదల పాలిట పెద్దన్నపాత్ర పోషించాడు..నేటికీ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పతకాలు బీదల ఆకలిని తీరుస్తున్నాయి.పాదయాత్రతో రైతుల కష్టాలు చూసి చలించిపోయి రాత్రిపూటే వ్యవసాయానికి కరెంట్ ఇవ్వడం వలని కరెంట్ షాక్ తో రైతులు చనిపోవడం జరిగేది.ఆయన అధికారంలోకి రాగానే పగలు 7గంటలు ఉచితంగా కరెంట్ ఇచ్చి రైతులను ఆదుకున్నాడు.కలనైనా కార్పోరేట్ హాస్పటల్ చూడలేని బీదలకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ఖరీదైన వైద్యం అందేలా చేసిన గొప్పనేత.పండుటాకులకు పింక్షన్ ఇచ్చి వారి ఆకలినీ అవసరాలను తీర్చి ఇంటికి పెద్దకొడుకు అయ్యాడు.లక్షలు ఖర్చుచేసే సదుపాయాలు పొందిన బీదలు..పావలా వడ్డీకే మహిళలకు రుణాలు.ఫీజు రీయింబర్స్ అందించి విద్యా ప్రధాత అయ్యాడు.రైతులను పేద,మద్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సంక్షేమ పతకాలను చాలానే..ప్రవేశపెట్టిన ఆయనను నేటికీ తలుచుకుని కంటతడి పెట్టుకుంటున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# నేత్రదానంతో వెలుగులు నింపుతున్న సదాశయ ఫౌండేషన్ సేవలు ...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకులల్ల వీరేశం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వాసన్ ఐ బ్యాంక్ మరియు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేత్రదానానికి సహకరించిన దాతల కుటుంబాలు, స్వచ్ఛంద సంస్థలు, కార్నియా సేకరణలో పాలుపంచుకున్న సిబ్బంది, వైద్యులు, అలాగే కార్నియా మార్పిడి ద్వారా చూపు పొందిన లబ్ధిదారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ఓదెల మండల అధ్యక్షులు కొంద్ర వేణు, క్యాతం మల్లేశం మాట్లాడుతూ, తమ అత్త ఆడపు సక్కుబాయి చేసిన నేత్రదానం తమకు స్ఫూర్తి నిచ్చిందని, ఆ స్ఫూర్తితోనే గత 10 సంవత్సరాలుగా సదాశయ ఫౌండేషన్ ద్వారా అవయవ%-%నేత్రదానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 250 నేత్రదానాలు జరిగి, దాంతో 500 మంది అంధులు చూపు పొందారని వివరించారు. ఇంకా సదాశయ ఫౌండేషన్ చైతన్యంతో ప్రేరేపితులై మరో 250 మంది వరకు నేత్రదానానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని అన్నారు. సమాజంలో నేత్రదానం మరియు అవయవదానం అత్యంత పవిత్రమైన దానం అని, దీని వలన మరొకరికి కొత్త జీవితం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన జాతీయ అంధత్వ నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతిబాయి, అడీషనల్ డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు, వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్ కుమార్, కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ నయన పాల్గొని, సదాశయ ఫౌండేషన్ చేస్తున్న విశేష కృషిని అభినందించారు. నేత్రదానంతో సమాజంలో వెలుగులు నింపుతున్న ప్రతి దాత కుటుంబానికి, సేవా సంస్థలకు మరియు వైద్యులకు వాసన్ ఐ బ్యాంక్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు నేత్రదానంపై సమాజంలో మరింత చైతన్యం పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# 157 వినాయక విగ్రహాలలో సద్దలోని పల్లి గ్రామ వినాయక విగ్రహానికి...

– ప్రత్యేక బహుమతి,-360 గద్వాల అఫీషియల్ వారి బహుమతి,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో వినాయక విగ్రహానికి ప్రత్యేకంగా 360 గద్వాల అఫీషియల్ వారు మా వినాయక విగ్రహానికి బహుమతి అందజేయడం సంతోషక రమని వినాయక భక్తులు, గ్రామ పెద్దలు అన్నారు. ఇంకా ఇటువంటి బహుమ తులు ప్రతి సంవత్సరం వినాయక పండుగలకు ఇంకా ఎన్నో బహుమతులు రావాలని ఆ వినాయక దీవెనలు అందరికీ ఎల్లవేళలా అందాలని భక్తు లుఅ న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాంగోపాల్, కొత్త కొత్త రామకృష్ణ, బుగ్గమ్మ రామకృష్ణ, గంగోత్రి రవికుమార్, కే మురళీకృష్ణ, గంటిల రామ్ గోపాల్, దామోదర్ హరి, మాజీ డీలర్ కృష్ణయ్య, బంట్రోతు రామకృష్ణ, పేగుల రాము, బాబులు ఈ పూజా అలాగే బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ తుది ఓటర్ల జాబితా సిద్ధంలి




మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిదిసెప్టెంబర్ 2)మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు.తుది ఓటర్ జాబితా ఈరోజు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు.జిల్లాలో 21 మండలాలలోని 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులకు గాను 4220 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా ఓటర్లు 2,71,787 ఉండగా పురుషులు 2,51,532 ఇతరులు 8 మొత్తంగా 5,23,327 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.

# గణేష్ ఉత్సవ కమిటీ చిలకనగర్ కన్వీనర్ స్వామి యాదవ్



ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లికార్జున నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ చిలకనగర్ కన్వీనర్ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల సంఘం సీనియర్ నాయకులు కొంగర రామచంద్రం ,చిలకనగర్ మాల సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, సభ్యుడు అనిల్ లను స్వామి యాదవ్ సాలవలతో తో సత్కరించడం జరిగినది అనంతరం గణపతి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది

# విద్యార్థులకు షుస్ పంపిణీ చేసిన పర్నె శివారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల జనసేన మండల పార్టీ అధ్యక్షులు పర్నే శివారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు స్కూల్లో స్కూల్ షూస్ వేసుకొని స్కూల్లోకి వెళ్లాలని అని అన్నారు . అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి ప్రైవేట్ స్కూలుకు దీటుగా మార్కులు సాధించి ఈ యొక్క స్కూలుకు గుర్తింపు తేవాలని అన్నారు.జెడ్ పి ఎచ్ ఎస్ లింగోజిగూడెం లో విద్యార్థులకు పాఠశాలలో షూస్ పంపిణీ చేసిన జనసేన మండల పార్టీ అధ్యక్షులు పర్నే శివారెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో పెద్దగొని లింగస్వామి బంగారు అంజి బత్తిని గణేష్ సారా చంద్రశేఖర్ సిహెచ్. లింగస్వామి రంజిత్ సిహెచ్. లింగస్వామి అరుణ్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట: ఏపీ డిప్యూటీ సీఎం ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట జనసేన నియోజకవర్గం నాయకులు అజయ్ జనసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్ పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో అఖిలభారత చిరంజీవి యూత్ జిల్లా అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ నాయుడు, యూత్ నాయకులు ఏలుగూరి రాంబాబు గౌడ్, రుద్రపు నాగరాజు, రాహుల్ పిఎస్ పికే తో పాటు పలువురు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంతో పాటు రాజకీయాల్లో తనదైన ప్రత్యేక గుర్తింపును చాటుకున్నారని అన్నారు. ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగారని కొనియాడారు. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆశయాలను సాధనకు కృషి చేయాలన్నారు. రాబోయే కాలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అజయ్ జనసేన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమేష్ యాదవ్, వంశీ, శివ, ఉదయ్, రామకృష్ణ, రామ్ భార్గవ్, ప్రదీప్, వెంకీ, నరేందర్, మణి, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గొంతుక వార్త కథనానికి స్పందించిన అధికారులు..

ప్రజా గొంతుక ప్రచురించిన కృత్తిమ ఇసుక అక్రమ రవాణా వార్త కథనానికి అధికారులు స్పందించారు.గత కొద్దిరోజుల నుండి హత్నూర మండలంలోని దౌలాపూర్ గ్రామ శివారులో కృతిమ ఇసుకను తయారుచేసి యదేచ్ఛగా అక్రమార్కులు ఇసుకను లారీల సహాయంతో తరలిస్తున్నారు.ఇసుక లారీ నీ డ్రైవర్ ను అదుపులో తీసుకునీ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లుహత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# కెసిఆర్ పై సిబిఐ కేసును ఖండిస్తూ రాస్తారోకో



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిపై సిబిఐ విచారణ చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రమైన లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నాను నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర సాధకులు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కాళేశ్వరం వంటి మహోన్నత ప్రాజెక్ట్ ను కట్టి తెలంగాణా సాగునీటి గోస తీర్చిన అపర భగీరదుడి పై అపవాదులు వేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తెలంగాణా ప్రజలు క్షమించరని నినదీస్తూ, సీబీఐ ఎంక్విరీ ఆలోచన తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాను ఉద్దేశించి ఆ పార్టీ మండల కన్వీనర్ కనితి రాముడు మాట్లాడుతూ కెసిఆర్ పై అవాకులు చవాకులు పేలుతున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తెలంగాణా ప్రజలు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న ఏ రాష్ట్రం లోఅయిన అవినీతి రాజ్యమేలుతోంది అని, అందరూ వాళ్ళకి లాగే అవినీతి పరులుగా ఉంటారనుకొను కోవటం ఈ ప్రభుత్వాన్ని నడిపేవారి అవివేక తత్వానికి నిదర్శనం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతం నీళు లేక భూములు సేద్యానికి నోచుకోక ఎడారిగా మారిన తెలంగాణా ను రాష్ట్రం ఏర్పడిన కొన్ని నాళ్లకే ప్రాజెక్టు లు కట్టి ఎడారిగా ఉన్న తెలంగాణా ను అన్నపూర్ణ గా మార్చిన ఘనుడు కెసిఆర్ అని ఆయన కట్టిన అద్భుత మైన ప్రాజెక్టు కాళేశ్వరం పై కపట నాటకాలతో ఈ ప్రభుత్వం కమిషన్ పేరు తో కొన్నాళ్ళు కాలయాపన చేసి ఇప్పుడు సిబిఐ విచారణ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కుమ్మక్కై కొత్త నాటకానికి తెర లేపారని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కక్ష పూరిత మైన చర్యగానే తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారని కృష్ణ నది పై నిర్మిస్తున్న ఎస్ ఎల్ బి సి లో ప్రమాదం జరిగి పది మంది ప్రాణాలు కోల్పోయిన దానిమీద ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ఎటువంటి ఎంక్వైరీ వేయాయలేదని అంటే కెసిఆర్ పై కక్ష పూరిత మైన కమిషన్లు వేసే మురకత్వపు ప్రభుత్వం ను ప్రజలు క్షేమించరని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కొకన్వీనర్ ఎండి. జానీ పాషా, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రేసు. లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, వాగే వెంకటేశ్వరావు, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, తంత్రంపల్లి వెంకటేశ్వరావు, జంగిటి రాము, ఆకుల అనిల్, సోడే సురేష్, కుంజా నాగేశ్వరరావు, నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 4 వరకు పొడిగింపు..టి.కౌసల్య



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య మంగళవారం తెలిపారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ౦౦, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌసల్య సూచించారు. టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 4లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం3 సెప్టెంబర్2025





# అన్నం పరబ్రహ్మ స్వరూపం.

దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన బొజ్జ గణపయ్య మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని చిన్న గేట్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం దగ్గర శివని వెంకటమ్మ రాములు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్ పాల్గొన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి,అన్నదానం మహా దానం అనె నానుడిని శిరసవహించి ఆ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదానం నిర్వహించిన వారి కుటుంబానికి శ్రీ బొజ్జ గణపయ్య కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కొనియాడారు. అన్నదానం ఏర్పాటుచేసిన వారి కుటుంబానికి దళి దళిత యువ శక్తి యువజన సంఘం తరపున అదేవిధంగా వినాయక ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.





## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్నం చేసిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లో ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వాఖ్యలు చేసి ఒక ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు. మూడుసార్లు దేశ ప్రజలు నిన్ను తిరస్కరించిన నీకు సిగ్గు రావడం లేదు అని అన్నారు. ప్రపంచ దేశాలు భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీ ని కీర్తిస్తుంటే నీవు జీర్ణించుకోలేని దద్దమ్మవి భవిష్యత్తులో దేశ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారు ఇకనైనా నీ బుద్ధి మార్చుకో లేనిచో భారతీయ జనతా పార్టీ నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరనే ఉన్నవి అని ఈ సందర్భంగా అమిరిశెట్టి రాజ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్ మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమార స్వామి, నరేందర్, సతీష్ సత్యనారాయణ, విష్ణు, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు




## అధ్యాపకులకై దరఖాస్తులు ప్రిన్సిపల్ రామకృష్ణ

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లాలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను కంప్యూటర్ సబ్జెక్టు బోధించుటకు అతిధి అధ్యాపకులకై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1 బోధించుటకు అతిధి అధ్యాపకలు అవసరం కలదని పేర్కొన్నారు. ఇందుకుగాను సంబంధిత సబ్జెక్టులలో పీజీ లో 55% మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు.పీహెచ్డీ నెట్ సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు, బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 4వ తేదీలోగా ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినములలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ తో పాటు కళాశాల కార్యాలయం లో సమర్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీన, శనివారం రోజు ఉదయం 10 గంటలకు కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు హాజరుకావాలని తెలిపారు.



## ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల కోసం అలింకో శిబిరం ప్రారంభం..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కల్యాణ మండపంలో అలింకో ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల (%జబౌాచీ%) కోసం శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో అర్హులైన విద్యార్థులకు అంచనాలు (అసెస్మెంట్) నిర్వహించగా, శిబిరం రేపటితో కొనసాగనుంది. అధికారులు మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులు తమకు సంబంధించిన ధృవపత్రాలను తప్పనిసరిగా సమర్పించి శిబిరానికి హాజరు కావాలని సూచించారు. జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, వీలైనంత త్వరగా అవసరమైన ధృవపత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కవిత, అలింకో వైద్యులు, వివిధ వైద్య శాఖల నిపుణులు, ఐఈఆర్పీలు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అధికారులు విద్యార్థుల శ్రేయస్సు కోసం అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# మద్దూరులో ఘనంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:02:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో, అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రధాన చౌరస్తా దగ్గర, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేషం ఆధ్వర్యంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు మంగళవారం నాడు, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామెడీ జీవన్ రెడ్డి హాజరై, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతు, మహానేత మాజి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అందరి గుండెలో చెరగని ముద్రగా ఎప్పటికీ సజీవంగా ఉంటూ స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వారు అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలు, రైతుల నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపాయని, వారి యొక్క సిద్ధాంతాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిదని తెలియజేశారు. వారు చేసిన సేవలు మహనీయమని, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ వంటి పథకాలను, మరియు వృద్ధప్య పెన్షన్లు, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, నిరుపేదలకు గృహ నిర్మాణ పథకాలు, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఉపాధ్యక్షులు ముస్తాల మనోహర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్, మారెళ్ళ భాస్కర్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, మండల సమైక్య కార్యదర్శి తోడేళ్ల భాస్కర్, లద్నూరు మాజీ సర్పంచ్ సురేష్, టౌన్ శాఖ అధ్యక్షులు మహమ్మద్ షౌకత్ భాయ్, తాజ్ భాయ్, వంగపల్లి భీమయ్య, మహమ్మద్ ముంతాజ్ భాయ్, మహమ్మద్ పజిల్ భాయ్, బత్తిని రమేష్, యూత్ కాంగ్రెస్ అభిమాన నాయకులు, పార్టీ శ్రేణులు, అందరూ పాల్గొని వై.ఎస్.ఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

## వన మహోత్సవం లో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మొక్కలు నాటారు. మరియు మార్కండేయ వీధి స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటరు .ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్



కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు.అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డి.ఈ సురేష్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన...

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్దం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## సెప్టెంబర్ 6న ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ.

– డి.వై.ఎస్. ఓ. సురేష్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రస్థాయి సేల్ సర్వీసెస్ టీం రూపకల్పనలో భాగంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బ్యాట్మెంటన్, క్రికెట్ (పురుషులకు మాత్రమే), యోగ, క్యారం ఫుట్ బాల్ , హాకీ, కబడ్డి లాన్ టెన్నిస్ , పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ (పురుషులకు మాత్రమే) యోగ కోకో క్రీడా పోటిలు స్త్రీ, పురుషులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 9,10 తేదీలలో హైదరాబాద్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ట్రావెలింగ్ అలవెన్స్, డి ఎ ఇవ్వబడదని, ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించ బడునని, పూర్తి వివరాల కొరకు 9989090097 నెంబర్ నందు సంప్రదించాలని ఏ. సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## వినాయకుని మండపం వద్ద

## ఘనంగా కుంకుమ పూజలు



ప్రజా గొంతుక/జనగామ, సెప్టెంబర్2జనగామ జిల్లాకేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళలు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.స్థానిక గిర్ని గడ్డ 10వ వార్డు లక్ష్మీబాయి కుంటలో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. శ్రీ లక్ష్మీ గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు.

## అభిమానం చాటుకున్న

## గంధ మల్ల నరేందర్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రమాదమశాత్తు గాయమై కోలుకున్న తర్వాత మొదటిసారి జనగామ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో వారికి ఏ ఆపద రాకుండా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జనగామ నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే కి ఎలాంటి ఆపద రాకుండా ఉండాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి కి స్వాగతం తెలియజేస్తూ వారికి గుమ్మడికాయతో దిష్టి నీ పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్ తీయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటినుండి ఎమ్మెల్యేకు ఎలాంటి ఆటంకం జరగకుండా వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గుమ్మడికాయతో దిష్టి తీయడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో బచ్చన్నపేట మండలంలో విజయ దంక మోగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి,నరేడ్ల బాల్ రెడ్డి, కల్లూరి అనిల్ రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, కానుకంటి బాల చందర్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, బొమ్మెన సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ తల్లి రుణం తీర్చుకుంటా...

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఎమ్మెల్యే స్వాగత ర్యాలీలో జన ప్రభంజనం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్షన్ల సమయంలో పోచన్నపేట గ్రామానికి వచ్చినప్పుడు ఎలక్షన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్, జనరల్ సెక్రెటరీ ఎండి ఫిరోజ్ గారి తల్లి కుర్సిద్ జానీ నీ గుర్తు చేసుకుని వారికి రుణపడి ఉంటానని అన్నారు. పోచన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, బస్టాండు నిర్మిస్తామని, చెరువులు కుంటలు, గోదావరి నీళ్ళతో నింపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు బోడిగం చంద్ర రెడ్డి, ఇర్రిరమణారెడ్డి ,గంగం సతీష్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని మహేందర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు బుడిగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జన ప్రభంజనంతో పల్లా స్వాగత యాత్ర.....

### కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పల కాపాడుకుంటా



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి కోలుకున్న తర్వాత మొదటిసారిగా జనగామ నియోజక వర్గంలోనీ బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం లో బిఆర్ఎస్ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. కెసిఆర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. టపాసులు పేల్చుతూ జై పల్లా అంటూ నినాదాలు చేస్తూ గజమాలతో ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి బచ్చన్నపేట మండలంలో ప్రతి గ్రామం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నదని



పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మీటింగులు పెట్టిన కెసిఆర్ బచ్చన్నపేట గురించి మాట్లాడే వారిని గుర్తు చేశారు. స్వరాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ కాగానే గోదావరి జలాలతో బచ్చన్నపేట గుడి చెరువు నింపడం జరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వద్దని బనకచర్లకు. గోదావరి జలాలు తరలించుకపోతున్న ఇక్కడనేతలుపట్టించుకోవడంలేదన్నారు.మన నీళ్లను చంద్రబాబు దోచుకే కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉన్నప్పటి పదేళ్లలో ఏరోజైనా రైతుల యూరియా కోసం రోడ్ ఎక్కారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు, రైతులకు కష్టాలు మొదలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరీ అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ఇమ్మడి జితేందర్ రెడ్డి , కొండి వెంకటరెడ్డి, దూడల కనకయ్య గౌడ్, ఎండి ఫిరోజ్, మూషిని రాజు, కంసానీ మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి ,గంధమల నరేందర్, షబ్బీర్ ,జావేద్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభివృద్ధి చూపిస్తాం రండి...

### మీ ఇండ్లకు కూడా ఉచిత కరెంటు ఇస్తున్నాం





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ మాట్లాడుతూ వైయస్సార్ మహా నేత అని కొనియాడారు. మండలంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, రేషన్ సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు, నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మీ ఇండ్లకు కూడా ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇంత అభివృద్ధి జరుగుతుంటే వారికి కండ్లు కనబడటం లేదా అని మీడియా ద్వారా అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి జరిగిందని కమిషన్ నివేదికనిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి అప్పగించిందని అది గొప్ప నిర్ణయం అని ,దొంగలు ఎవరన్నది బయట పడుతుందని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులకు గట్టి గుణపాఠం నేర్పుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ , మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదల మల్లారెడ్డి, జిల్లా సందీప్, బాలకిషన్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం, నాగేష్ ఐలయ్య, సిద్ధి రాములు, గుట్ట డైరెక్టర్లు సూత్రపు రామకృష్ణ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, పెనువెల్లి వెంకన్న, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, పర్వతం యాదగిరి, చింతల కర్ణాకర్, వద్ది ఎల్లయ్య, అంబాల ఆగయ్యగౌడ్, కోక్కలకొండ బాబు, అవధూత శ్రీనివాస్ ,కొండా హరికృష్ణ, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బిఆర్ఎస్ పార్టీ నిరసన



ప్రజా గొంతుకు ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి,బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి..గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మండలాలనాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ రోడ్డుమీద బయట ఇంచి నిరాశన తెలిపారు తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసి నిరసన తెలిపిన మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు,నాయకులు తదితరులు..ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జన్మించిన తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం నీళ్ళతో జలాభిషేకం చేసుకోవడం జరిగిందని చెప్పారు.రానున్న రోజుల్లో కేసిఆర్ పై ఎన్ని కమిషన్లు వేసుకుంటారో,ఎన్ని కేసులు పెట్టి సిబిఐ కి అప్పగిస్తారో... చూద్దాం అన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు మీరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి సత్యమే,ధర్మమే గెలుస్తుందని,ప్రజల కోర్టులో మాత్రం కాంగ్రెస్ బిజెపి పార్టీలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కుట్రల విషయంలో శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సాయద్ ఫహీమ్ కోరుట్ల మండలలుకు చెందిన పలువురు నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం3 సెప్టెంబర్2025



# కాకతీయ మెగా టెక్స్టైల్ సందర్శనకు అనుమతి ఇవ్వాలి

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 2 :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమల లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమ వ్యాపార ఆధినేతలు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వృధా నీటిని శుద్ధి చేయడం కార్మిక చట్టాల ప్రకారం కార్మికులకు వసతి సదుపాయం ఆరోగ్య సౌకర్యాలు 8 గంటల పని విధానం లాంటివి అమలు జరుపుతున్నారా లేదా అనేది పరిశీలించేందుకు వస్త్ర పరిశ్రమల సందర్శనకై అనుమతించాలని ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వరంగల్ నగరంలోని వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో మంగళవారం ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సింగతి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగిస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ సంగెం మండలాల సరిహద్దు గ్రామాలలో శాయంపేట చింతలపల్లి గ్రామాల శివారులలో రైతులకు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని భూములకు మంచి ధరలు ఇస్తామని నమ్మబలికి రైతుల నుండి విచ్చలవిడిగా సుమారు 1350 ఎకరాల భూమిని సేకరించి దాదాపు రూ,2 వేల కోట్లు ప్రజాధనంతో ఆ భూములను రోడ్లు డ్రైనేజీలు విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరిచి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నమని గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టింది ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సింగతి సాంబయ్య,మోర్తాల చందర్ రావు, పానుగంటి నరసయ్య, మాదం తిరుపతి, రాష్ట్రకమిటీ సభ్యులు రాజేష్ నాయక్,ఎంసిపిఐ నాయకులు బాషిపాక రమేష్ ముత్తయ్య బిట్ల సమ్మయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.



# 41వ డివిజన్లో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ సుడిగాలి పర్యటన

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ తూర్పు 41 డివిజన్లో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పర్యటన చేశారు.సోమవారం గ్రీవెన్స్ సెల్లులో ఫిర్యాదుల మేరకు 41వ డివిజన్లో పలు సమస్యల మీద సందర్శన చేసి అధికారులకు వెంటనే ఆదేశించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు జవాన్ 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలకోట్ల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని పూజ అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు



జమ్మికుంట మండలంకోరపల్లిగ్రామపంచాయతీ సమీపంలో మల్లన్న యాదవ్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం వినాయక మండపం దగ్గర మహా అన్నదాన ప్రసాదాన్ని నిర్వహించడం జరిగింది అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రకరకాల అన్నప్రసాదాలను సేకరించారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మాదం రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు నల్లగాస నరేష్ మరియు యూత్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ హరీష్ శ్యామ్ పవన్ మనోజ్ అజయ్ అరవింద్ రాజు జి రాజు కిరణ్ రాహుల్ రఘువీర్ వజ్రం సుశాంత్ వర్షిత్ మరియు భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ భక్తి స్ఫూర్తిగా ఈ కార్యక్రమం జరిపారు



# భక్తి శ్రద్ధలతో గణపయ్య నిమర్జనం

వెల్దుర్తి మండల కేంద్రంలోశివాజీ యూత్ బృందం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ యూత్ బృందం మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి యేట శివాజీ యూత్ బృందం కోరిక మేరకు విగ్నేశ్వరుని ప్రతిష్టాపన ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు అందుకొని మంగళవారం రోజు అందరి సహాయంతో భక్తిశ్రద్ధలతో,ఆట పాటలతో,భజనలతో,సౌండ్ సిస్టమ్,ప్రశాంతంగా బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.గణనాథుని లడ్డును 50000 రూ"లకు వైష్ణవి దాబా మహేష్ స్వాధీనం పరచుకొని స్వామి వారి దీవెనలు పొందారు.గణనాథుని కరుణాకటాక్షాలు గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని కోరినారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్లకల్లూర్ రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యేక పూజలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్య%శీ%, యూత్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,సైదు గంగాధర్, ఎండీ రసూల్, మహేష్, విరస్వామి, ధనని లక్ష్మణ్, చెక్కిళ్ల శ్రీను, పుల్లూరి నర్సయ్య, నారాయణ, దొమ్మటి శ్రీను, యూత్ సభ్యులు మల్లికార్జున్, అక్షయ్, ఇమ్రాన్, నిఖిల్,దినేష్, ఇలియాజ్, సంజయ్, వంశీ, మణి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ధర్నా



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ కోసం ఆగిపోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విచారకరమని, ఇది రాష్ట్ర విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగించే అంశమని పేర్కొన్నారు.విద్యార్థులు తమ చదువుల కోసం కావలసిన సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్లో ఉన్న మిస్కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం కట్టాలని, అలాగే ఎస్సీ-ఎస్టీ విద్యార్థుల కోసం కాలేజీ హాస్టల్ను వెంటనే ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆదిత్య, నాయకులు నరేష్, అభి, అక్షయ, శ్రావ్య, మానసతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 02 సెప్టెంబర్ 2025.మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ వి ఎన్ పి దక్షిణమూర్తి,కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కు మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు..

# అష్టకష్టాలు పడుతున్న 104 ఉద్యోగులు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 104 ఉద్యోగులకు ఐదు నెలలు గడుస్తున్న జీతాలు లేవు.104 ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ (ఏఐటియుసి అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యక్తం చేశారు.2025 ఏప్రిల్,మే,జూన్,జూలై,ఆగస్టు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంట్రాక్టు విధానం లో నియామకమైన అన్ని క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో రానున్న 20 రోజుల్లో 104 ఉద్యోగులు అన్ని క్యాడర్స్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్, న్యూస్, (సెప్టెంబర్ 2) సూర్యాపేట: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.మూడు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు.పోలీస్ శాఖ ఆదేశాల ప్రకారం నిమజ్జనంను ప్రశాంతంగా నిర్వహించాలని చెప్పారు.నిమజ్జన కార్యక్రమానికి వార్డు నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, పిశిక వీరయ్య,ముప్పారపు విద్యా సాగర్,చెన్ను సుధాకర్ రెడ్డి,కోసల శ్రీనివాస్ నాయుడు, నూక రవి,రమేష్ రెడ్డి,తల్లాడ రామచంద్రయ్య, తల్లాడ శేషగిరి, వెంకన్న, తల్లాడ ప్రసన్న కుమార్, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్,వెంకన్న, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ భీమారం శాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్

భీమారం సెప్టెంబర్ 03 ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి : భీమారం మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకోని చెల్లించనీ మొండి బకాయి దారులు ఈ నెల 13 - శనివారం రోజున జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోని రుణవిముక్తులు కావాలనీ భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి తెలిపారు, నేషనల్ లోక్ అదాలత్ లో మొండి బకాయిలు సెటిల్ చేసుకోవాలనే ఖాతాదారులు ఈ నెల 12 వ తేది లోపు బ్యాంకు లో సంప్రదించాలనీ తెలిపారు. ఈ వన్ టైం సెటిల్మెంట్ నెషనల్ లోక్ అదాలత్ లో అర్హులైన మొండిబకాయి దారులు పూర్తి వివరాల కోరకు నేరుగా బ్యాంకులో సంప్రదించాలనీ మరియు పంట ఋణాలు పోందిన రైతు ఖాతాదారులు సక్రమంగా చెల్లించి రినివల్ చేసుకోవాలనీ వారు తెలిపారు. సంవత్సరం లోపు క్రాప్ లోన్ రినివల్ చేసుకునే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీకి అర్హులు అనీ వారు తెలిపారు. రైతు ఖాతాదారులు బ్యాంకు ల ద్వారా అందించే రుణాల ను సద్వినియోగం చేసుకోని వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు.